




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM

NAVABHOOMI TELUGU DAILY

నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada

ఎడిటర్ : అజీద్

హైదరాబాద్ | 18 ఆదివారం | మే 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 243

Navabhoomi daily fallows..

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal, Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur







# ఎట్టకేలకు విస్తరణం

- ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర
- ఇప్పటికే ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యేలకే మంత్రివర్గంలో ఛాన్స్
- ఒకరిని తప్పించే ఛాన్స్..శాఖల్లో మార్పులు చేర్పులు
- నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. రేవంత్ ఏడాది పాలన పూర్తి చేసుకున్న సమయంలోనే మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరిగింది. అయితే, సమీకరణాలు.. ఎంపిక విషయంలో స్పష్టత లేకపోవటంతో వాయిదా పడింది. అప్పట్లోనే మంత్రులుగా పేర్లు ఖరారైనట్లు ప్రచారం సాగింది. ఇక, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర వేసింది. కొత్తగా అవకాశం ఇవ్వాల్సిన పేర్లను ఖరారు చేసింది. ప్రస్తుత మంత్రివర్గంలో ఒకరిని తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. పలువురి శాఖల్లో మాత్రం మార్పులు జరగనున్నాయి. టీపీసీసీ చీఫ్ వెల్లడి మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని స్పష్టం చేసారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేసారు. టీపీసీసీ కొత్త కార్యవర్గం సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసు పెడతామని హెచ్చరించారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట

# భూగర్భ విద్యుత్ లైన్లు..!

- సీఎం రేవంత్ సంచలన నిర్ణయం..
- వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్న సీఎం రేవంత్
- ఈ ఏడాది 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్
- అంతరాయంలేకుండా నిరంతర విద్యుత్‌కు కృషి

2



హైదరాబాద్-నవభూమిబ్యూరో

వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని తెలిపారు. ఈ మేరకు విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష జరిపారు. ఈ క్రమంలో ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న విద్యుత్ పరిస్థితిపై సీఎం రేవంత్‌కు అధికారులు వివరించారు.

ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. 'గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది. 2025- 26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగుతుంది. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుంది. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నాం' అని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ అధికారులకు సీఎం రేవంత్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. "వచ్చే మూడేళ్ల విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి. రైల్వే లైన్లు, మెట్రో , ఇతర మాస్ ట్రాన్స్ పోర్ట్‌ల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి

# భారత ఆర్మీకి ఎమర్జెన్సీ పవర్స్

- రూ.40,000 కోట్లు ఆర్మీ అవసరాలకు కేటాయింపు
- డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ భేటీలో ఈ ప్రతిపాదనల ఆమోదం
- సర్వైలెన్స్ డ్రోన్లు, కామికేజ్ డ్రోన్లు, లాంగ్ రేంజ్ లోయిటరింగ్ మ్యూనిషన్స్, ఫిరంగులు, వైమానిక రక్షణ, వివిధ రకాల క్షిపణులు, రాకెట్ల కోసం మందుగుండు వంటి పరికరాలను కొనుగోలు చేయడంపై భద్రతా దళాలు దృష్టి

2



న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల అమానుష దాడికి ప్రతీకారంగా భారత్.. పాకిస్తాన్ పై యుద్ధానికి దిగిన విధానం, ఆ సమయంలో వ్యవహరించిన తీరు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచనలతో దాడులను విరమించుకోవడం.. విమర్శలకు దారి తీస్తోంది. కేంద్ర ప్రభుత్వ వైఖరి పట్ల అభ్యంతరాలూ వ్యక్తమౌతోన్నాయి. ఏప్రిల్ 22వ తేదీన పహల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది పర్యాటకులు కన్నుమూసిన విషయం తెలిసిందే. ఇందులో ఇద్దరు ఏపీకి చెందిన వాళ్లు కూడా ఉన్నారు. ఈ దాడి పట్ల దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అయ్యాయి. ఈ ఘాతుకానికి పాకిస్తాన్ కారణమని భావించిన కేంద్ర ప్రభుత్వం.. ఆ దేశ భూభాగంతో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉగ్రవాద శిబిరాలపై వైమానిక దాడులు సాగించింది. అదే సమయంలో పాకిస్తాన్ సైన్యం సైతం దాడులకు దిగింది. డ్రోన్లు, మిస్సైళ్లు, మోర్టార్ షెల్స్‌తో కాల్పులు జరిపింది. దీన్ని భారత్ సమర్థవంతంగా అడ్డుకుంది. ప్రతిదాడులతో శత్రుదేశాన్ని ఉక్కిరిబిక్కిరికి గురి చేసింది. ఇది మరింత తీవ్రతరమౌతుందనుకున్న దశలో

# ఫాం హౌస్‌లో పడుకుని విమర్శలా!

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎద్దేవా
- అభివృద్ధిలో తెలంగాణకి సాటి ఎవ్వరు లేరు
- అభివృద్ధిలో దూసుకుపోతోన్న తెలంగాణ

2




**కొత్తగూడెం మే 17 నవభూమి ప్రతినిధి:** అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం రైసింగ్ లో ఉందని, మన రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి దేశంలో ఏ రాష్ట్రానికి లేదని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం కొత్తగూడెం కలెక్టరేట్లో లో పలు విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పగిస్తే అప్పుల పాలు చేశారన్నారు.

పదేళ్లు ఫామ్ హౌస్‌లో పడుకొని, ప్రజల సొమ్ము దుబారా చేసి ప్రస్తుతం రాష్ట్ర ఎదుగుదల చూడలేక అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధితోనే సమాధాన చెబుతామన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నష్టపోకుండా ఉండేలా ఇందిరా సౌర జలవికాసాన్ని ప్రారంభిస్తున్నా మని, గిరిజనులపై ఒక్క రూపాయి భారం లేకుండా

ఆపరేషన్ సిందూర్‌పై పాక్‌కు

# ముందే హింట్?

- రాహుల్ షాక్‌తో కేంద్రం క్లారిటీ..!
- ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్‌ను తాము ముందుగానే హెచ్చరించినట్లు విదేశాంగమంత్రి జై శంకర్ వ్యాఖ్యలు
- ఈవ్యాఖ్యల్ని తప్పుబడుతూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో పెట్టిన పోస్టు కలకలం
- జై శంకర్ అలా అనలేదు..నకిలీ వార్తల వ్యాప్తి: బీజేపీ సమర్థన

2




**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయినప్పటికీ దీన్ని డీల్ చేసిన కేంద్రం మాత్రం ఆరోపణలు ఎదుర్కొంటూనే ఉంది. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్‌ను తాము ముందుగానే హెచ్చరించినట్లు విదేశాంగమంత్రి జై శంకర్ చేసిన వ్యాఖ్యల్ని తప్పుబడుతూ రాహుల్ గాంధీ ఎక్స్‌లో పెట్టిన పోస్టు కలకలం రేపింది. దీంతో విదేశాంగశాఖ రాహుల్ వ్యాఖ్యలపై స్పందించింది.

ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్తాన్‌కు ముందుగానే చెప్పాల్సిన అవసరం ఏమొచ్చిందని, దీని వల్ల మన యుద్ధ విమానాలు ఎన్ని కోల్పోయామో చెప్పాలంటూ విదేశాంగమంత్రి జైశంకర్‌ను రాహుల్ గాంధీ సూటిగా ప్రశ్నించారు. ఆపరేషన్ సింధూర్‌కు సంబంధించి సమాచారం పాకిస్తాన్‌కు ముందుగా

# కరోనాతో తగ్గిన మనిషి ఆయుష్షు

- ప్రపంచ ఆరోగ్య సంస్థ షాకింగ్ నివేదిక
- కరోనాతో ప్రపంచ వ్యాప్తంగా రెండేళ్లకు తగ్గిన మనిషి జీవిత సగటు కాలం
- కరోనా విపత్తు కారణంగా ఆందోళన..
- కుంగుబాటుతో పడిపోయిన జీవిత కాలం

2



**న్యూయార్క్-నవభూమిబ్యూరో:** కరోనా అలియాస్ కొవిడ్. పేరు విన్నంతనే ప్రతి మనిషి జీవితంలోనూ ఎన్నో అనుభవాలు.. అనుభూతులు. మంచి కంటే చెడ్డవే ఎక్కువగా ఉండిపోయిన పాడు కాలం. యావత్ ప్రపంచానికి పీడకలగా మారిన ఈ కొవిడ్ కాలానికి సంబంధించిన ఒక షాకింగ్ రిపోర్టు వచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ తయారు చేసిన ఈ రిపోర్టు చెప్పే ముఖ్యమైన అంశం.. కరోనా కారణంగా మనిషి జీవితకాలం ఎంత తగ్గిందో లెక్క కట్టారు. ప్రజల ప్రాణాల్ని భారీగా హరించటమే కాదు.. జీవన నాణ్యతను దారుణంగా దెబ్బ తీసిన వైనాన్ని వెల్లడించటమే కాదు.. మనిషి చరిత్రలో అతి పెద్ద పతనం లెక్కను కళ్లకు కట్టినట్లుగా వివరించింది. కరోనాతో ప్రపంచ వ్యాప్తంగా మనిషి జీవిత సగటు కాలం 1.8 సంవత్సరాలు తగ్గినట్లుగా పేర్కొంది. కరోనా విపత్తు కారణంగా ఆందోళన.. కుంగుబాటుతో ఆరోగ్యకర సగటు జీవిత కాలం ఆరు వారాలు పడిపోయిందని..ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య రంగంలో ప్రగతి సాధించినా.. సాధించాల్సింది మరెంతో ఉందన్న విషయాన్ని అర్థమయ్యేలా చేసింది. స్మోకింగ్.. మెరుగైన వాయు నాణ్యత.. సురక్షితమైన తాగునీరు.. పారిశుధ్య వసతులు అందుబాటులోకి రావటంతో 1.4 బిలియన్ల మంది ఆరోగ్యంగా జీవిస్తున్నారు. అత్యవసర వైద్య సేవలు వేగంగా మెరుగుపడటం లేదని.. కేవలం 431 మిలియన్ల మంది మాత్రమే ఈ సేవల్ని పొందుతున్నట్లుగా రిపోర్టు పేర్కొంది. తల్లి.. బిడ్డ మరణాలు అనుకున్నంత స్థాయిలో తగ్గలేదని తేల్చింది. 2000 నుంచి 2023 వరకు ఈ విషయంలో కొంత ప్రగతి సాధ్యమైందని.. బాలింతల మరణాలు 40 శాతం తగ్గినట్లుగా పేర్కొంది. జంటలకు

# ఏపీ మహిళకు బస్సు ఫ్రీ

- ఆగస్టు 15నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం
- బంపరాఫర్ ప్రకటించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు
- గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఈ పథకానికి శ్రీకారం
- అటు మహిళకు..ఇటు రైతులకు సీఎం చంద్రబాబు శుభవార్త
- కేంద్రం ఇచ్చే కిసాన్ సొమ్ములకు సరిసమానంగా రైతుల ఖాతాల్లో జమ

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** ఆంధ్రప్రదేశ్ మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు బంపరాఫర్ ప్రకటించారు. ఇక నుంచి ఆడవాళ్లు ఎక్కడి నుంచి ఎక్కడికైనా రాష్ట్రంలో ఉచితంగా ప్రయాణించవచ్చు. పంద్రాగష్టు నుంచి ఈ ఫ్రీ బస్ పథకం అమల్లోకి వస్తుంది. దీంతో ఆగస్టు 15నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటు అందుబాటులోకి రానుందన్నమాట. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. ఇవాళ అటు, రైతన్నలకు కూడా సీఎం చంద్రబాబు శుభవార్త చెప్పారు. కేంద్రం ఇచ్చే కిసాన్ సొమ్ములకు సరిసమానంగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తామన్నారు. కర్నూలు జిల్లా, పాణ్యం నియోజకవర్గంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం

అక్టోబర్ 2 నాటికి చెత్త లేని

# పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనకు ప్రతిఒక్కరూ తోడ్పడాలన్న సీఎం చంద్రబాబు
- రాయలసీమలో ఫ్యాక్షనిజానికి ఇకపై తావులేదని వెల్లడి
- సీమకు పరిశ్రమలు తెచ్చి, ఉపాధి అవకాశాలు పెంచుతామని హామీ

2



**అమరావతి-నవభూమిబ్యూరో:** స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని, పర్యావరణ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా పాణ్యం నియోజకవర్గంలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీ క్యాంప్ రైతుబజార్‌ను సందర్శించి రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో ముచ్చటించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పలు కీలక నిర్ణయాలను ఈ సందర్భంగా ప్రకటించారు. నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. గత ప్రభుత్వం పట్టణాల్లోనే 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వదిలేసి పోయిందని, అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్త లేకుండా చేయమని మంత్రి నారాయణకు చెప్పానని చంద్రబాబు తెలిపారు. ఇప్పటి వరకూ 55 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త తొలగించారని, రోడ్డుపై చిన్న కాగితం ముక్క కూడా వేయకుండా బాధ్యతగా వ్యవహరించే దేశం జపాన్... మనమూ దీన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**రాయలసీమలో ఫ్యాక్షన్‌కు తావులేదు, పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట**

## ఒక్కరోజులోనే 115 మంది మృతి

11

- 53 వేలు దాటిన గాజా మృతుల సంఖ్య

## భారత్-పాకిస్థాన్ దేశాలు మళ్లీ శాంతి చర్చలు జరపాలి

11

- రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా

## ప్రపంచంలోనే తొలి ఏఐ ఆసుపత్రి

3

- సౌదీ అరేబియాలో ప్రారంభం

## అనాధను పెంచితే.. ప్రియుళ్లతో చంపించింది



3

- ప్రేమ వ్యవహారాలకు అడ్డు చెప్పడమే హత్యకు కారణం



## మోదీతో భేటీ అయిన మంత్రి నారా లోకేష్ ఫ్యామిలీ



**ఢిల్లీ-నవభూమి:** ప్రధాని నరేంద్ర మోదీతో ఏపీ మంత్రి నారా లోకేష్ ఫ్యామిలీ భేటీ అయింది. ఢిల్లీలోని ప్రధాని నివాసంలో ఈ భేటీ జరిగింది. ఈ సాయంత్రం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులు ప్రధానిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్ ప్రధానిని కలిశారు. అమరావతి పునర్నిర్మాణం కార్యక్రమం సందర్భంలో కుటుంబ సమేతంగా వచ్చి తనను కలవాలని నారా లోకేష్‌ను ప్రధాని మోదీ కోరిన నేపథ్యంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా నారా లోకేష్, బ్రాహ్మణిని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ప్రధాని మోదీ, దేవాన్ష్‌ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని మాట్లాడారు. ఈ భేటీలో రాష్ట్రంలోని పలు అంశాలు వీరిరువురి మధ్య చర్చకు వచ్చినట్టు సమాచారం.

## పెళ్లిలో వరుడికి గుండెపోటు.. మంగళసూత్రం కట్టిన తర్వాత కుప్పకూలి మృతి

**బెంగళూరు-నవభూమి:** పెళ్లి జరుగుతుండగా వరుడికి గుండెపోటు వచ్చింది. వధువు మెడలో మంగళసూత్రం కట్టిన తర్వాత అతడు కుప్పకూలి మరణించాడు. పెళ్లివేడుకలో పాల్గొన్న వారంతా ఇది చూసి షాక్ అయ్యారు. కర్ణాటకలోని బాగల్‌కోట్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం జామ్‌ఖండి పట్టణంలో ఒక జంటకు వివాహం జరిగింది. పెళ్లితంతులో 25 ఏళ్ల వరుడు ప్రవీణ్‌కు గుండెపోటు వచ్చింది. వధువు మెడలో మంగళసూత్రం కట్టిన కొన్నిక్షణాల తర్వాత ఛాతిలో నొప్పితో అతడు కుప్పకూలిపోయాడు. కాగా, పెళ్లికి హాజరైన బంధువులు, వరుడి స్నేహితులు ఇది చూసి షాక్ అయ్యారు. పెళ్లికొడుకు ప్రవీణ్‌ను వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతడు మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. గుండెపోటు వల్ల చనిపోయినట్లు భావించారు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న పోలీసులు వరుడు ప్రవీణ్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన నేపథ్యంలో ఆ పెళ్లి వేడుకలో విషాదం నెలకొన్నది.

## మెడికల్ షాపులో టాబ్లెట్ తీసుకుని..ఇంటికెళ్లి వేసుకున్న 32 ఏళ్ల మహిళ, తర్వాత మృతి

**ఝాబువా-నవభూమి:** మధ్యప్రదేశ్ ఝాబువా జిల్లాలో ఓ 32 ఏళ్ల మహిళ ఓ మెడికల్ షాపుకు పంటి నొప్పికి నివారణ మందు కొనడానికి వెళ్లింది. ఆ క్రమంలో ఆమెకు పొరపాటున మెడికల్ షాపు వారు సల్ఫాస్ టాబ్లెట్ ఇచ్చారు. ఇది ఒక పురుగుల మందు. సాధారణంగా గోధుమలను సంరక్షించడానికి ఉపయోగిస్తారు.

ఆ క్రమంలో మహిళ ఇంటికెళ్లి ఆ టాబ్లెట్ గురించి తెలియకుండా వేసుకుంది. తర్వాత ఆమె ఆరోగ్యం క్షీణించి, ఆసుపత్రిలో చేరినప్పటికీ ప్రాణాలు కోల్పోయింది. ఈ విషయం తెలిసిన పోలీసులు షాపు యజమాని లోకేంద్ర బాబెల్‌ను అరెస్ట్ చేశారు. ఆయనపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 105 (మర్డర్ కాకపోయిన హత్య) కింద కేసు నమోదు చేశారు. షాప్‌ను సీల్ చేసి, డ్రగ్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్‌ను విచారణలో భాగస్వామ్యం చేశారు. దీంతోపాటు సేల్స్‌పర్సన్‌ను కూడా అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.

సల్ఫాస్ టాబ్లెట్ ఎందుకు వాడతారు..సల్ఫాస్ టాబ్లెట్ అనేది అల్యూమినియం ఫాస్ఫైడ్ అనే రసాయన పదార్థం కలిగిన పురుగుల మందు. దీనిని గోధుమాలు, ధాన్యాలు, ఇతర ఆహార పదార్థాలను పురుగుల నుంచి రక్షించడానికి ఉపయోగిస్తారు. ఈ టాబ్లెట్‌ను తీసుకోవడం వల్ల మానవ శరీరంలో ఫాస్ఫైన్ గ్యాస్ విడుదల అవుతుంది. ఇది శ్వాస వ్యవస్థను ప్రభావితం చేసి ప్రాణాంతకంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి..ఇలాంటి విషాద ఘటనలు మళ్లీ జరగకుండా నివారించడానికి, మెడికల్ షాపులు మందులు విక్రయించే ముందు కస్టమర్లకు సరైన మందులు ఇవ్వడం అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే అనేక మంది సాధారణ ప్రజలు మెడికల్ షాపుల వారిని నమ్మి మందుల కోసం వస్తారు. అలాంటి క్రమంలో తప్పుడు మందులు ఇస్తే వారి కుటుంబాలకు ద్రోహం చేసినవారవుతారు. ఈ ఘటన నేపథ్యంలో అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలతోపాటు అనేక మంది కోరుతున్నారు. దీంతోపాటు మందుల విక్రయంపై కూడా నిబంధనలు కఠినతరం చేయాలని అంటున్నారు.

## భార్యను చంపి ముక్కలుగా నరికిన భర్త

### పది కిలోమీటర్ల మేర శరీర భాగాలు పారవేత



**లక్నో-నవభూమి:** ఒక వ్యక్తి తన భార్యను హత్య చేశాడు. మృతదేహాన్ని పలు ముక్కలుగా నరికాడు. పది కిలోమీటర్ల మేర వాటిని పడేశాడు. ఒకచోట చేతిని కాల్చి పాతిపెట్టాడు. మిస్సింగ్ కేసుపై దర్యాప్తు జరిపిన పోలీసులు చివరకు మహిళ భర్తను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని శ్రావస్తి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. 31 ఏళ్ల సైఫుద్దీన్, 25 ఏళ్ల భార్య సబీనాతో కలిసి లక్నోకు బయలుదేరాడు. మార్గమధ్యలో భార్యను హత్య చేశాడు. మృతదేహాన్ని పలు ముక్కలుగా నరికాడు. కొన్ని భాగాలను కాలువలోకి విసిరాడు. శ్రావస్తి ప్రాంతంలోని పది కిలోమీటర్ల మేర మరికొన్ని భాగాలను చెల్లాచెదురుగా పడేశాడు.

కాగా, మే14న సబీనా సోదరుడు సలాహుద్దీన్ ఆమెకు ఫోన్ చేశాడు. ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో అదే రోజున సోదరి ఇంటికి వెళ్లాడు. భార్యాభర్తలు లక్నో వెళ్లినట్లు తెలుసుకున్నాడు. అయితే సోదరి భర్త సైఫుద్దీన్ నగరంలో తిరగడం చూసి షాక్ అయ్యాడు. సోదరి సబీనా జాడ లేకపోవడంతో అనుమానించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదనపు కట్నం కోసం భర్త, అత్తమామలు తన సోదరిని వేధిస్తున్నారని ఆరోపించాడు. మరోవైపు సైఫుద్దీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. అయితే సబీనా మిస్సింగ్ గురించి పొంతన లేని సమాధానాలు చెప్పాడు. రెండు రోజుల పాటు పోలీసులు ప్రశ్నించిన తర్వాత చివరకు నేరాన్ని ఒప్పుకున్నాడు. భార్య సబీనాను చంపి మృతదేహాన్ని ముక్కలుగా నరికి పలు చోట్ల పడేసినట్లు తెలిపాడు. నరికిన చేతిని తగులబెట్టి సమీపంలోని గార్డెన్‌లో పాతిపెట్టినట్లు చెప్పాడు. దీంతో దానిని స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ అధికారి తెలిపారు. నిందితుడు సైఫుద్దీన్‌ను అరెస్ట్ చేసి జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

## గాంధీ సిరీస్‌లో కొత్త 20 రూపాయల నోట్లు

**ముంబై-నవభూమి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గుడ్ న్యూస్ వచ్చేసింది. ఈ క్రమంలో త్వరలోనే మహాత్మా గాంధీ సిరీస్ (కొత్తది)లో 20 రూపాయల నోట్లను విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని రకాలుగా మహాత్మా గాంధీ సిరీస్ రూ. 20 నోట్లను పోలి ఉంటుందని తెలిపింది. దీంతోపాటు గతంలో కేంద్ర బ్యాంకు జారీ చేసిన అన్ని రకాల రూ.20 నోట్లు చట్టబద్ధంగా చెలామణిలో ఉంటాయని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

## సిగరెట్ తేలేదని టెక్కీని కారుతో ఢీకొట్టి చంపాడు



**బెంగుళూరు-నవభూమి:** బెంగళూరు నగరంలో ఒక దారుణ ఘటన చోటుచేసుకుంది. సిగరెట్ విషయమై తలెత్తిన చిన్న గొడవ చివరికి ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రాణాలు కోల్పోయేలా చేసింది. ఈ అమానవీయ సంఘటన కనకపుర రోడ్డులోని వసంతపుర క్రాస్ సమీపంలో మే 10వ తేదీ తెల్లవారుజామున జరిగింది. మృతుడిని వజరహళ్ళికి చెందిన హెచ్.ఎన్. సంజయ్ (29)గా పోలీసులు గుర్తించారు.

పోలీసుల కథనం ప్రకారం, సంజయ్ తన సహోద్యోగి చేతన్ (30)తో కలిసి సుబ్రమణ్యపుర ప్రాంతంలోని ఒక దుకాణం వద్ద సిగరెట్ తాగుతున్నారు. అదే సమయంలో ప్రతీక్ అనే వ్యక్తి తన ఎస్‌యూవీ వాహనంలో అక్కడికి వచ్చాడు. దగ్గరలోని దుకాణం నుంచి తనకు ఒక సిగరెట్ తీసుకురమ్మని సంజయ్‌ను కోరాడు. ఇందుకు సంజయ్ నిరాకరించడమే కాకుండా, ఆ వ్యక్తిని మందలించినట్లు సమాచారం. దీంతో ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి వాగ్వాదానికి దారితీసింది. ప్రత్యక్ష సాక్షులు చెప్పిన వివరాల ప్రకారం, ఈ క్రమంలో ప్రతీక్... సంజయ్‌పై భౌతికంగా దాడి చేశాడని తెలిసింది.

ఆ తర్వాత, సంజయ్, చేతన్ ఇద్దరూ తమ మోటార్‌సైకిల్‌పై అక్కడి నుంచి బయలుదేరారు. అయితే, వారిని వెంబడించిన ప్రతీక్, తన ఎస్‌యూవీతో వెనుక నుంచి వారి బైక్‌ను ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టి అక్కడి నుంచి పరారయ్యాడని ఆరోపణలున్నాయి. ఈ ఘటనలో బైక్ పైనుంచి కిందపడిన సంజయ్‌కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో గాయపడిన చేతన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సంఘటనపై చేతన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తొలుత హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే, సంజయ్ మరణంతో దీనిని హత్య కేసుగా మార్చి దర్యాప్తు చేపట్టారు. ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు, ఘటన జరిగిన తీరును గుర్తించి, నిందితుడు ప్రతీక్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.


## అనాధను పెంచితే..ప్రియుళ్లతో చంపించింది

**గజపతి జిల్లాలో పెంపుడు తల్లిని హత్య చేసిన బాలిక**
**ఇద్దరు ప్రియులతో కలిసి దిండుతో ఊపిరాడకుండా చేసి ఘాతుకం**
**ప్రేమ వ్యవహారాలకు అడ్డు చెప్పడమే హత్యకు కారణం**
**మొబైల్ ఫోన్‌లోని చాట్ సందేశాలతో వెలుగులోకి వచ్చిన నేరం**
**బాలిక, ఇద్దరు యువకులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**గజపతిజిల్లా-నవభూమిబ్యూరో:** రోడ్డు పక్కన దొరికిన పసికందును పెంచి పెద్ద చేస్తే... ఆ బాలిక తన ఇద్దరు ప్రియుళ్లతో కలిసి పెంపుడు తల్లినే దారుణంగా హత్య చేసిన ఘటన ఒడిశాలోని గజపతి జిల్లాలో జరిగింది. పెంపుడు తల్లి తన ప్రేమ వ్యవహారాలకు అడ్డుచెబుతోందన్న కోపంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి బాలికతో పాటు ఆమె ఇద్దరు ప్రియుళ్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

వివరాల్లోకి వెళితే, సుమారు 14 ఏళ్ల క్రితం ఓ దంపతులు భువనేశ్వర్‌లో రోడ్డు పక్కన దొరికిన మూడు రోజుల పసికందును చేరదీసి, అల్లారుముద్దుగా పెంచుకున్నారు. అయితే, పాపను దత్తత తీసుకున్న ఏడాదికే భర్త మరణించడంతో, ఆ మహిళ ఒంటరిగానే బిడ్డను పెంచి పెద్దచేసింది. కూతురి చదువుల కోసం గజపతి జిల్లాకు మకాం మార్చి, ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు. ప్రస్తుతం బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది.

కొంతకాలంగా ఆ బాలిక తనకంటే వయసులో పెద్దవారైన ఇద్దరు యువకులు గణేష్ రథ్ (21), దినేష్ సాహు (20) లతో ప్రేమ వ్యవహారం నడుపుతోంది. ఈ విషయం తెలుసుకున్న తల్లి (54) వారి సంబంధాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో తల్లిని అడ్డు తొలగించుకోవాలని బాలిక నిర్ణయించుకుంది. ఈ క్రమంలో ప్రియుడు



గణేశ్ రథ్... పెంపుడు తల్లిని చంపి, ఆమె ఆస్తిని కాజేయాలని బాలికను ప్రేరేపించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం, ఏప్రిల్ 29న రాత్రి బాలిక తన తల్లికి నిద్రమాత్రలు ఇచ్చింది. ఆమె గాఢ నిద్రలోకి జారుకున్న తర్వాత, ఇద్దరు ప్రియుళ్లను ఇంటికి పిలిపించింది. ముగ్గురూ కలిసి దిండుతో ఊపిరాడకుండా చేసి తల్లిని హత్య చేశారు. అనంతరం, ఏమీ తెలియనట్లు ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. తల్లికి గుండె సంబంధిత సమస్యలు ఉన్నాయని బంధువులను నమ్మించడంతో, వారెవరూ అనుమానించలేదు.

అయితే, ఇటీవల మృతురాలి సోదరుడికి బాలిక మొబైల్ ఫోన్ దొరకడంతో ఈ దారుణం బయటపడింది. ఫోన్‌లోని చాట్ సందేశాలలో హత్యకు సంబంధించిన ప్రణాళిక, 70 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.60,000 నగదు దొంగిలించినట్లు ఆధారాలు లభించాయి. దీంతో ఆయన బుధవారం పార్లఖేముండి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### పాక్ అరాచకాన్ని ప్రపంచదేశాలకు వివరించేందుకు

## ఏడుగురు ఎంపీలతో బృందం



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత్- పాక్ ఉద్రిక్తతల వేళ ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరించిన తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యుడు శశిథరూర్ ప్రశంసించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదం విషయంలో దాయాది దేశానికి ప్రధాని స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. ఆయన వ్యాఖ్యలతో సొంత పార్టీలోనే శశిథరూర్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తమైంది. ఒకానొక సమయంలో థరూర్ బీజేపీలో చేరుతున్నారంటూ కూడా ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో శశి థరూర్‌కు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేసింది.

ఆపరేషన్ సిందూర్ తర్వాత పాక్‌తో భారత్ దౌత్య యుద్ధానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా ఉగ్రవాదానికి, ఉగ్రవాదుల తయారీకి ఫ్యాక్టరీగా మారిన పాకిస్థాన్ అరాచకాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాన్ని పంపనుంది. ఇందుకోసం ఏడుగురు వివిధ రాజకీయ పార్టీల ఎంపీలతో బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ బృందంలో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్‌కు కూడా కేంద్రం చోటు కల్పించింది. వీరంతా ఈ నెల చివరల్లో యూఎన్ భద్రతా మండలి సభ్యులతో సహా కీలక భాగస్వామ్య దేశాలను సందర్శించనున్నారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం అధికారికంగా ప్రకటించింది.

**ఏడుగురు ప్రతినిధుల బృందం ఇదే..**
1) శశి థరూర్, కాంగ్రెస్/2) రవిశంకర్ ప్రసాద్, బీజేపీ
3) సంజయ్ కుమార్ ఝా, జేడీయూ/4) బైజయంత్ పాండా, బీజేపీ
5) కనిమోళి కరుణానిధి, డీఎంకే/6) సుప్రియా సులే, ఎన్సీపీ
7) శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, శివసేన

### హర్యానాలో పాక్ గూఢచారి...

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్

■ **పాకిస్థాన్‌కు సైనిక సమాచారం చేరవేసినట్లు ఆరోపణలు**

**న్యూఢిల్లీ-నవభూమి:** హర్యానాలో సంచలనం సృష్టించిన గూఢచర్యం కేసులో ఓ ప్రముఖ యూట్యూబర్‌తో పాటు మరికొందరిని పోలీసులు అరెస్ట్ చేశారు. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానల్ నిర్వహిస్తున్న జ్యోతి మల్హోత్రా, భారత సైనిక రహస్యాలను పాకిస్థాన్‌కు చేరవేసినట్లు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ ఘటనతో సున్నితమైన సమాచారాన్ని లీక్ చేసేందుకు డిజిటల్ వేదికలను ఎలా దుర్వినియోగం చేస్తున్నారనే విషయంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

ట్రావెల్ వీసాపై పాకిస్థాన్‌లో పర్యటించిన జ్యోతి మల్హోత్రా, అక్కడ పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ ఏజెంట్‌గా పనిచేసి, భారత దేశానికి చెందిన కీలక సైనిక సమాచారాన్ని వారికి చేరవేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఆరోపణల నేపథ్యంలో జ్యోతి మల్హోత్రాతో పాటు మరో ఆరుగురిని హర్యానా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ప్రయాణాలకు సంబంధించిన వీడియోలు రూపొందించే జ్యోతి, పాకిస్థాన్‌కు రహస్య సైనిక సమాచారం అందించారన్నది ప్రధాన అభియోగం. ఢిల్లీలోని పాకిస్థాన్ హై కమిషన్ అధికారి డానిష్‌తో ఆమెకు సన్నిహిత సంబంధాలున్నాయని, పాకిస్థాన్ పర్యటన సందర్భంగా ఈ సమాచారాన్ని చేరవేసిందని ఉన్నతస్థాయి వర్గాలు చెబుతున్నాయి.

జ్యోతి మల్హోత్రాను అరెస్ట్ చేసిన విషయాన్ని హిసార్ పోలీసు ప్రతినిధి వికాస్ కుమార్ ధృవీకరించారు. ప్రస్తుతం ఆమెను విచారిస్తున్నామని, మరిన్ని వివరాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సబ్-ఇన్‌స్పెక్టర్ సంజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హిసార్ సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

ఎఫ్ఐఆర్ ప్రకారం, జ్యోతి మల్హోత్రా 2023లో ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌ను సందర్శించారు. అక్కడ ఆమెకు పాకిస్థాన్ హైకమిషన్ (పీహెచ్‌సీ) ఉద్యోగి ఎహ్సాన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడింది. "తాను డానిష్‌తో నిరంతరం టచ్‌లో ఉన్నానని, 2023 పాకిస్థాన్ పర్యటనలో అలీ ఎహ్సాన్‌ను కలిశానని, తన బస, ప్రయాణ ఏర్పాట్లను అతనే చూసుకున్నాడని ఆ మహిళ విచారణలో వెల్లడించింది. ఎహ్సాన్ ఆమెను పాకిస్థాన్ భద్రతా, నిఘా అధికారులకు పరిచయం చేశాడు. అక్కడ ఆమె షకీర్, రాణా షాబాజ్‌లను కూడా కలిసింది" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

అంతేకాకుండా, "ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు బ్లాగర్ జ్యోతి, షకీర్



పేరును తన ఫోన్‌లో 'జాట్ రణధావా' అని సేవ్ చేసుకుంది. 2023లో పాకిస్థాన్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత, ఆమె వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి ఎన్‌క్రిప్టెడ్ యాప్‌ల ద్వారా తన సహచరులతో సంప్రదింపులు జరుపుతూ వచ్చింది" అని పోలీసు ఎఫ్ఐఆర్ స్పష్టం చేసింది.

గడిచిన రెండేళ్లలో జ్యోతి మూడుసార్లు పాకిస్థాన్‌ను సందర్శించినట్లు తెలిసింది. యూట్యూబ్ వీడియోల కోసం ఆమె చైనా, బంగ్లాదేశ్, థాయ్‌లాండ్, నేపాల్, భూటాన్, యూఏఈ వంటి దేశాల్లో కూడా పర్యటించింది. పాకిస్థాన్‌లోని పరిస్థితులను తన సోషల్ మీడియా ద్వారా పర్యాటకులకు అనుకూలంగా ప్రచారం చేసే బాధ్యతను పాక్ నిఘా అధికారులు జ్యోతికి అప్పగించినట్లు సమాచారం. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

## తాళికట్టిన కొన్ని నిమిషాలకే హార్ట్‌ఎటాక్‌తో వరుడి మృతి



**బగాల్‌కోట్-నవభూమి:** పెళ్లి వేడుకలు జరుగుతుండగానే ఓ వరుడు కన్నుమూశారు. వధువుకు తాళి కట్టిన కొన్ని నిమిషాలకే హార్ట్ ఎటాక్ రావడంతో మృతి చెందారు. కర్ణాటకలో శనివారం ఈ షాకింగ్ ఘటన వెలుగు చూసింది.

బగాల్‌కోట్ జిల్లాలోని జామ్‌ఖండీ టౌన్‌లో జరిగిన ఓ పెళ్లి వేడుకలో ఈ షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. వరుడు ప్రవీణ్ (25) అప్పటివరకూ సంతోషంగా కనిపించాడు. వధువుకు తాళికట్టి కొన్ని నిమిషాలకు ఛాతిలో నొప్పి వస్తోందంటూ కుప్పకూలిపోయాడు. అక్కడికక్కడే కన్నుమూశాడు. ఈ షాకింగ్ దృశ్యం చూసి వధువుతో సహా పెళ్లికొచ్చిన వారందరూ నిర్ఘాంతపోయారు. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు డాక్టర్లు ప్రకటించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం తరలించారు. ఈ ఘటన ఇరు కుటుంబాల్లోనూ తీవ్ర విషాదం మిగిల్చింది. అప్పటిదాకా పెళ్లికళతో ఉన్న ఇంట్లో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

కాగా మధ్యప్రదేశ్‌లో ఇటీవల సరిగ్గా ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. సంగీత్ వేడుకల సందర్భంగా డ్యాన్స్ చేసిన 23 ఏళ్ల వధువుకు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో స్టేజీపైనే ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. ఇక గతేడాది డిసెంబర్‌లో యూపీకి చెందిన 14 ఏళ్ల బాలుడు ఆటలు ఆడుతూ గుండెపోటుతో కన్నుమూశాడు.

ఇటీవల కాలంలో భారతీయ యువతలో అనేక మంది గుండెపోటు బారిన పడటం నిపుణులను ఆందోళనకు గురి చేస్తోంది. కూర్చుని చేసే ఉద్యోగాల కారణంగా శరీరానికి కసరత్తు తగ్గిపోవడం, ప్రాసెస్డ్ ఫుడ్స్ అధికంగా తినడం, ఉద్యోగ జీవితాల్లో ఒత్తిడి పెరగడం వంటివి గుండెపోటుకు దారి తీస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు.

## నింగిలోకి దూసుకెళ్లనున్న పీఎస్ఎల్వీ సీ-61

**బెంగుళూరు-నవభూమి:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో ప్రయోగానికి సిద్ధమైంది. సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)నుంచి ఆదివారం ఉదయం 5 గంటల 59 నిమిషాలకు పీఎస్ఎల్వీ సీ-61 నింగిలోకి దూసుకెళ్లనుంది. ప్రయోగాన్ని నిర్వహించేందుకు ఇస్రో అంతా రెడీ చేసింది. దీనికి సంబంధించి ఇప్పటికే శనివారం ఉదయం 7 గంటల 59 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. పీఎస్ఎల్‌వీ సీ61 రాకెట్ ద్వారా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (రీశాట్-1బీ) అనే ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఈ ఉపగ్రహం జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, కీలకమైన మౌలిక సదుపాయాల కల్పనకు దోహదపడనుంది. భవిష్యత్తులో భారత్ ప్రపంచంలోనే బలీయమైన శక్తిగా అవతరించేందుకు, నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. అంతే కాకుండా ఇందులో అమర్చిన సీ-బ్యాండ్ సింథటిక్ అపార్చర్ రాడార్ పగలు, రాత్రి వేళల్లోనే కాకుండా అన్ని వాతావరణ పరిస్థితుల్లో కూడా భూమి ఉపరితలం నుంచి అధిక రిజల్యూషన్ కలిగిన చిత్రాలను సేకరించనుంది. "నాకు పెళ్లి కాకుండా ఉంటే అతనితో ఆ పని చేసేదాన్ని" ఇప్పటి దాకా వున్న ఈఓఎస్ ఉపగ్రహాల సిరీస్ కంటే ఈ ఉపగ్రహంలో అత్యంత అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్స్‌ను అమర్చి పంపిస్తున్నారు. భారత సైన్యానికి కావాల్సిన పూర్తిస్థాయి సమాచారాన్ని ఈ ఉపగ్రహం అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉగ్రవాదుల శిబిరాలు, ఉగ్ర కార్యకలాపాలను కూడా అత్యధిక రిజల్యూషన్‌తో ఛాయాచిత్రాలు తీయడమే కాకుండా సరిహద్దుల్లో శత్రు సైన్యాల కదలికల గురించి సమాచారాన్నీ అందిస్తుందని చెబుతున్నారు. ఈఓఎస్ ఉపగ్రహాల సిరీస్‌లో ఇది తొమ్మిదో ఉపగ్రహం కాగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్, శాస్త్రవేత్తలు ఇప్పటికే తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. పీఎస్ఎల్‌వీ సీ61 ఉపగ్రహ ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ నారాయణన్, శాస్త్రవేత్తలు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మరోవైపు ప్రస్తుత పరిస్థితుల్లో భారత సైన్యానికి అన్ని విధాలుగా ఈఓఎస్ సిరీస్ ఉపగ్రహాలు ఉపయోగపడుతున్నాయి. నిరంతరం అంతరిక్షం నుంచి ఉగ్ర కార్యకలాపాలు, స్థావరాలని ఉపగ్రహాలు గుర్తిస్తున్నాయి. భవిష్యత్తులో ఇది కూడా మరింతగా ఉపయోగపడుతుందని అంటున్నారు. ఈ ప్రయోగం నేపథ్యంలో షార్ వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## బంగాళాఖాతంలో ఆవర్తనం- భారీ వర్షాలు



**చెన్నై-నవభూమిబ్యూరో:** నైరుతి రుతుపవనాలు ఇప్పటికే బంగాళా ఖాతాన్ని తాకాయి. బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం, అండమాన్ నికోబార్ దీవులకు సమీపించాయి. అండమాన్ ఉత్తర సముద్రంలో ప్రవేశించాయని, అవి మరింత చురుగ్గా విస్తరించడానికి అనుకూల వాతావరణం ఉందని అటు భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది.

అరేబియా, బంగాళాఖాతం దక్షిణ ప్రాంతాలు అండమాన్- నికోబార్ అంతటా రుతు పవనాలు విస్తరిస్తోన్నాయి. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. క్రమంగా- జూన్ 1వ తేదీ కంటే ముందే అంటే.. మే 27 నాటికే రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం వివరించింది.

అదే సమయంలో బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ నెల 20- 22వ తేదీ నాటికి ఇది మరింత బలపడనుంది.. అల్పపీడనంగా మారనుంది. 23 నుంచి 28వ తేదీల మధ్య తుఫాన్ గా ఆవిర్భవించడానికి అనుకూల వాతావరణం నెలకొని ఉంది. దీనికి శక్తి అని పేరు పెట్టారు

బంగాళాఖాతం దక్షిణ ప్రాంతం గగనతలంపై 1.5 నుంచి 7.5 కిలోమీటర్ల ఎత్తున ఆవరించింది ఉందీ ఆవర్తనం. ఇది మరింత బలపడానికి అనుకూల వాతావరణం నెలకొని ఉంది. మూడు రాష్ట్రాలు- ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్ పై దీని ప్రభావం అధికంగా ఉంటుందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

దీని ప్రభావం ఏపీ సహా దక్షిణాదిన మూడు రాష్ట్రాలపై పడింది. ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతున్నాయి. పలు జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. బెంగళూరులో వర్షం దెబ్బకు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు- కోల్‌కత నైట్ రైడర్స్ మ్యాచ్ ఆలస్యమైంది.

## నేడే 101వ రాకెట్ ప్రయోగం



**సూళ్లూరుపేట-నవభూమి:** పీఎస్ఎల్వీ-సీ 61 ప్రయోగ సన్నాహాలు శ్రీహరికోట రాకెట్ కేంద్రంలో పూర్తయ్యాయి. శాస్త్రవేత్తలతో షార్ సందడిగా మారింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక మీద రాకెట్ నింగిలోకి ఎగిరేందుకు సిద్ధంగా ఉంది. అంతకుమునుపు పీఎస్ఎల్వీ ఇంటిగ్రేటెడ్ బిల్డింగ్ ఫెసిలిటీ (పీఐఎఫ్)లో రాకెట్ నాలుగు దశల అనుసంధాన పనులు పూర్తిచేసి ప్రయోగ వేదిక వద్దకు తరలించి రీశాట్-1బీ ఉపగ్రహాన్ని అనుసంధానం చేశారు. శనివారం ఉదయం 7:59 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ ఆదివారం ఉదయం వరకు 22 గంటలపాటు కొనసాగనుంది. కౌంట్‌డౌన్ సమయంలోనే రాకెట్‌లోని రెండు, నాలుగు దశల్లో ద్రవ ఇంధనాన్ని నింపే ప్రక్రియను శాస్త్రవేత్తలు పూర్తి చేశారు. ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ శుక్రవారం రాత్రి షార్‌కు చేరుకొని ప్రయోగ ఏర్పాట్లో నిగమ్నమై ఉన్నారు. ప్రయోగ నేపథ్యంలో షార్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సముద్ర మర్గాన కూడా జల్లెడపట్టి గాలిస్తున్నారు. పీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఇది 63వ ప్రయోగం కాగా షార్ నుంచి 101 ప్రయోగం కావడం విశేషం. 18 నిమిషాల్లో నిర్ణీత కక్ష్యలోకి ఉపగ్రహాన్ని రాకెట్ చేరవేస్తుంది. 139 టన్నుల ఘన ఇంధనం గల మొదట దశ భూమికి 69 కి.మీ ఎత్తులోకి 111.64 సెకన్లకు పూర్తవుతుంది. 41 టన్నుల ద్రవ ఇంధనం గల రెండోదశ 264.34 సెకన్లకు 231 కి.మీ ఎత్తులోకి ఉపగ్రహాన్ని తీసుకువెళ్తుంది. మూడో దశలో 7.65 టన్నుల ఘన ఇంధనం ఉంటుంది. 493 సెకన్లకు 443 కి.మీ ఎత్తులోకి శిఖరభాగాన్ని చేరుస్తుంది. 2.5 టన్నుల ద్రవ ఇంధనం గల నాలుగో దశ 503.40 సెకన్లకు ప్రారంభమై 1012.24 సెకన్లకు 533 కి.మీ ఎత్తులోకి చేరుతుంది.



## భారత్-జర్మనీ హరిత భాగస్వామ్యం

జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ భారత్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా పెంపొందించుకునే లక్ష్యంతో విస్తృత చర్చలు జరిపారు. ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ 2024 సదస్సును ఇరువురూ సంయుక్తంగా ప్రారంభించారు. 7వ ఇండో-జర్మన్ కన్సల్టేషన్స్‌ను ఆరంభించారు. ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ నాయకత్వంలో జర్మన్ కేబినెట్ ఈ నెల 16న సమున్నత ఆశయాలు, లక్ష్యాలతో కూడిన 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహాన్ని ఆమోదించింది. ఇది భారత్-జర్మనీ సంబంధాలలో గుణాత్మక మార్పులకు దోహదం చేయగలదనే ఆశాభావం ఇరు దేశాలలోనూ వ్యక్తమవుతోంది. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఏడాదితో 25 సంవత్సరాలు పూర్తవుతాయని, రాబోయే 25 ఏళ్లలో ఈ భాగస్వామ్యం మరిన్ని శిఖరాలను అధిరోహించి, మరింత ఔన్నత్యాన్ని సంతరించుకోగలదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ శ్రేయస్సుకు పరస్పరం ఎలా సహకరించుకోగలవో 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక విశదం చేస్తుందని ఆయన అన్నారు. ధరిత్రి జీవ వైవిధ్యాన్ని, వాతావరణాన్ని సంరక్షించడంలోను ఐక్యరాజ్యసమితి 2020 ఎజెండా నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పరిపూర్తిలోను భారత్ ఒక కీలక పాత్ర నిర్వహించిందని 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక మున్నుడి పేర్కొన్నది. అంతర్జాతీయ న్యాయ నియమాలు, శాసనవిహిత అంతర్జాతీయ వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న ప్రాంతంలో భారత్ ఒక స్థిరీకృత శక్తిగా ఉన్నదని ఆ వ్యూహ పత్రం పేర్కొంది. జర్మనీకి భారత్ నిపుణ కార్మికశక్తిని విశేష స్థాయిలో సమకూర్చుతుందని కూడా 'ఫోకస్ ఆన్ ఇండియా' ప్రశంసించింది. భారత్%-%జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యంలో, 2022లో ఇరుదేశాలు ఆమోదించిన భారత్%-%జర్మనీ హరిత, సుస్థిరాభివృద్ధి భాగస్వామ్యం ఒక ప్రధాన అంతర్భాగంగా ఉన్నది. ఈ హరిత భాగస్వామ్యంలో భాగంగా భారత్‌లో ఇంధన పరివర్తనకు గాను జర్మనీకి చెందిన కెఎఫ్‌డబ్ల్యు బ్యాంక్ 100 కోట్ల యూరోల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఫోటోవోల్టాయిక్ సిస్టమ్స్, పవర్ లైన్స్, ఓపెన్ స్పేస్ ఫెసిలిటీస్‌ను అభివృద్ధిపరిచేందుకు ఈ నిధులను మదుపు చేశారు. ఈ హరిత భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో ఇటీవల గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రి%-%ఇన్వెస్ట్' పునరుద్ధరణీయ ఇంధన మదుపుదారుల సమావేశం నొకదాన్ని నిర్వహించారు. జర్మనీతో సహా పలుదేశాల ఉన్నత స్థాయి రాజకీయ, పారిశ్రామిక ప్రతినిధులు ఆ సదస్సులో పాల్గొన్నారు. 'భారత్ ఒక అభివృద్ధి చెందుతున్న దేశమే అయినప్పటికీ తొమ్మిదేళ్ల క్రితం పారిస్ వాతావరణ సదస్సు నిర్దేశించిన వాతావరణ పరిరక్షణ లక్ష్యాల పరిపూర్తిలో ముందంజలో ఉందని' ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు. హరిత పరివర్తనను ఒక ప్రజా ఉద్యమంగా భారత్ పరిగణిస్తుందని అంటూ పిఎమ్ సూర్యఘర్ మఫ్త్ బిజలి యోజనతో భారత్‌లో ప్రతి గృహమూ ఒక విద్యుత్ ఉత్పత్తిదారుగా రూపొందనున్నదని నరేంద్ర మోదీ అన్నారు. 'ఇంధన పరివర్తన లక్ష్యాలను భారత్ సాధించగలిగితే అంతిమంగా సమస్త ప్రపంచమూ లబ్ధి పొందుతుందని జర్మన్ ప్రభుత్వ ఆర్థిక సహకార మంత్రి స్వెన్జ షుల్జె అన్నారు. 140 కోట్ల మందికి పైగా ఉన్న భారతీయులు తమ విద్యుత్ అవసరాలను పవన, సౌరశక్తి నుంచి సమకూర్చుకోగలిగినప్పుడే వాతావరణ మార్పు సంక్షోభం నిలిచిపోగలదని జర్మన్ మంత్రి అన్నారు.

భారత్%-%జర్మనీ హరిత భాగస్వామ్యంలో భాగంగా వాతావరణ మార్పు సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక పాలనా సంస్థలు, మరీ ముఖ్యంగా పౌర సమాజ సంస్థలతో ప్రభావశీల, పారదర్శక చర్చలు జరపవలసిన అవసరమున్నది. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల వాతావరణ సంక్షోభం ఏర్పడుతున్న నేపథ్యంలో ఇంధన వినియోగంలో మౌలిక మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ మార్పులు కర్బన ఉద్గారాలు సాధ్యమైనంత తక్కువ స్థాయిలో ఉండేందుకు తప్పక దోహదం చేయాలి. ఇందుకు అనేక రంగాలలో ముఖ్యంగా ఇంధన ఉత్పత్తి, చలనశీలత, ఆహారోత్పత్తి, చిన్న పరిశ్రమలు, గృహ అవసరాలకు ఇంధన వినియోగం, మరీ ముఖ్యంగా జీవనశైలీ రీతుల్లోను మౌలిక మార్పులు సాధించవలసిన అవసరమున్నది. ఇంధన వ్యవస్థల పరివర్తనలో పౌరులు చొరవతో కీలకపాత్ర వహించడం చాలా ముఖ్యం. పునరుద్ధరణీయ ఇంధన ఉత్పత్తిలో ప్రపంచంలో చైనా ప్రథమ స్థానంలో ఉండగా జర్మనీ ద్వితీయ స్థానంలో ఉన్నది. భారత్ ఈ విషయంలో జర్మనీకి దరిదాపుల్లో ఉన్నది. అయితే జర్మన్ విద్యుత్ వినియోగదారులు ప్రొజ్యూమర్స్ (ఇంధన వినియోగదారులే ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునేవారుగా ఉండడం)గా పరిణమించడం అంతకంతకూ అధికమవుతోంది. అంతే కాదు సమష్టిగా ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునే కార్యకలాపాలలో భాగస్వాములు అవుతున్నారు. జర్మనీలో ఇప్పుడు 847 ఇంధన సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 2,20,000 మంది పౌరులు భాగస్వాములుగా ఉన్నారు. ఈ ఇంధన సహకార సంఘాలలో 80 శాతానికి పైగా ఫోటో వొల్టాయిక్ వ్యవస్థలను నిర్వహిస్తున్నారు

# అల్లూరికి అండగా నిలిచిన ఆంగ్లేయ అధికారి

## ఫజులుల్లాహ్ ఖాన్



భారత స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న పలువురు యోధుల చరిత్ర ప్రజాదరణ పొందిన చరిత్ర గ్రంథాలలో చోటు చేసుకోకపోవడం వలన ఆ యోధుల త్యాగాలు, సాహసోపేత చరిత్రలు ప్రజా బాహుళ్యానికి అందకుండా పోయాయి. అలాంటి అలనాటి అజ్ఞాతయోధులలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఫజులుల్లా ఖాన్ ఒకరు.

భారతదేశంలో సహాయ నిరాకరణ, ఖిలాఫత్, శాసనోల్లంఘన ఉద్యమాల తరువాత ఆంధ్రప్రదేశ్‌లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు నాయకత్వంలో "మన్య విప్లవం" (1922-24) జరిగింది.

ఆ సమయంలో అల్లూరి సీతారామరాజు తండ్రి వెంకట్రామరాజుకు సహాధ్యాయి, మిత్రుడు ఫజులుల్లా ఖాన్ బ్రిటీష్ ప్రభుత్వంలో అధికారిగా ఉన్నారు.

ఆ చారిత్రక మన్యం పోరాట / మన్యం పితూరి సమయంలో మన్యం ప్రాంతంలో ఆంగ్లేయ ప్రభుత్వంలో ఫజులుల్లాహ్ ఖాన్ పోలవరం డిప్యూటీ కలెక్టర్ / పోలవరం డిప్యూటీ తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఆయన ఆంగ్లేయ ప్రభుత్వంలో అధికారిగా నియమితులైనప్పటికీ చారిత్రక మన్యం పోరాట సమయంలో అల్లూరి సీతారామరాజుకు పూర్తి స్థాయిలో తోడ్పాటునిచ్చారు.

ఈ విషయాన్ని స్వాతంత్ర్య సమరయోధులు, చారిత్రక పరిశోధకులు శ్రీ పొన్నలూరి రాధాకృష్ణమూర్తి 1935లో రాసిన "మన్యంలో విప్లవం – అల్లూరి సీతారామరాజు" గ్రంథం ద్వారా వెల్లడైంది. బ్రిటీష్ ప్రభుత్వం చేత నిషేధానికి గురైన ఆ గ్రంథంలో అల్లూరి సీతారామరాజును ఫజులుల్లాహ్ ఖాన్ తన నివాసానికి పిలిపించుకుని విప్లవోద్యమం గురించి చర్చిస్తూ, వేదాంత చర్చల చాటున అడవిబిడ్డల వీరిద అధికారుల జులుం, ఆ సమస్యల పరిష్కార మార్గాలు, ఆ మార్గాల ద్వారా సత్ఫలితాలు రాబట్టేందుకు రూపొందించాల్సిన పథకాల గురించి ఆలోచనలు చేశారు. ఆ చర్చల పర్యవసానంగా ఏర్పడిన పునాదుల వీరిద మన్యం విప్లవోద్యమం / మన్యం పితూరి సాగింది. మన్యం పితూరి ఆలోచనలను ఆచరణలో పెడుతూ అల్లూరికి అడ్డతీగల సవీరీపంలో 60 ఎకరాల భూమిని ఫజులుల్లాహ్ ఖాన్ మంజూరు చేయించటమే కాకుండా, ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా పోలీసుల నుండి రాజుకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆయన మన్యంలో స్వేచ్ఛగా సంచరిస్తూ తన కార్యకలాపాలను సాగించే అవకాశాన్ని ఫజులుల్లాహ్ ఖాన్ కల్పించారు.

ఈ విధంగా బ్రిటీష్ ఉన్నతాధికారుల్కెన ఆంగ్లేయులకు ఎటువంటి అనుమానం కలుగకుండా రామరాజుకు ఫజులుల్లా అండగా నిలిచారు. ఈ విషయమ్కె పొన్నలూరి రాస్తూ 'కృష్ణదేవి పేటలో అలజడి యారంభమ్కెనపుడే రాజును స్థానభ్రష్టుని జేయక, అతనికి భూములిప్పించి, మన్యములోనే నిల్పిన ఖాన్‌గారి చర్యలు ఈ పితూరికి పూర్తి సహాయమ్కెనటుల తెల్ల ఉద్యోగులు తమ విశ్వాసమును ప్రకటించిరి' అన్నారు.

మన్యం విప్లవానికి రామరాజు నాయకుడ్కెతే, ఆ నాయకుని రథసారధిగా ఫజులుల్లాహ్ ఖాన్‌ను పొన్నలూరి అభివర్ణించారు. అత్యంత ప్రాధాన్యతగల ఈ అంశాన్ని ఆయన మరితంగా వివరిస్తూ 'రామరాజు ప్రవేశించినంతనే, విపదాంధకారయుతమగు మన్యలోకమున విప్లవ భానుడుదయించి నటులయ్యెను. కానీ యా భానుని (రాజు) తీవ్ర గమనమునకు రథ సారధ్యమును వహించవలసిన శ్రీయుత ఫజులుల్లా ఖాను గారు మృత్యు శయ్యపై నున్నారు. ఫజులుల్లా గారు గొప్ప వ్యాధిగ్రస్తుల్కెపోయిరి. పిదప అనతి కాలంలో ఖాను గారు స్వర్గస్తుల్కెరి' అని ఆనాటి పరిస్థితిని వివరించారు.

ఈ వాఖ్యానాలు, అందిన సమాచారం బట్టి అల్లూరి విప్లవోద్యమం / మన్యం పితూరి ఆవిర్భావంలో డిప్యూటీ కలక్టరు ఫజులుల్లాఖాన్ ఎంతటి గొప్ప పాత్ర నిర్వహించారో తెలుస్తుంది. ఆ కారణంగా 'ఖాన్ గారు మరికొంతకాలం జీవించియున్నచో, ఆయన కంఠానికి ఉరిబెట్టి ప్రభుత్వము తన ఆగ్రహమును లోకమునకు ప్రకటించేది' అని పొన్నలూరి అభిప్రాయ పడ్డారు.

అల్లూరి సీతారామరాజుకు డిప్యూటి కలెక్టర్ ఫజులుల్లాహ్ ఖాన్‌కు మధ్యగల మన్యం ఉద్యమ సంబంధం – సందర్భాన్ని 'తెలుగు వెలుగు (విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జీవిత కథ)' గ్రంథంలో ఆ గ్రంథ రచయిత్రి కె రాజ్యలక్ష్మి కూడా విస్తారంగా ఉటంకించారు. 1988లో మొదటి సారిగా రవీంద్ర పబ్లిషింగ్ హౌస్ (గుంటూరు) ప్రచురించిన ఈ గ్రంథంలో ఫజులుల్లా ఖాన్ వ్యక్తిత్వం గురించి ప్రస్తావిస్తూ, 'పోలవరంలో ఫజులుల్లా ఖాన్ అను నొక మహమ్మదీయుడు డెప్యూటీ కలెక్టరుగా పని చేయుచున్నాడు. అతడు ఉత్తమమ్కెన శీలము గలవాడు. ద్కెవభక్తి పరాయణుడు' అని కె రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు కుటుంబానికి ఫజులుల్లా ఖాన్‌తో గల సంబంధాన్ని కూడా ఆమె ప్రస్తావిస్తూ, ఆయన 'రామరాజు తండ్రికి స్నేహితుడు. అతని పట్ల రామరాజునకు గురుభావము గలదు. రామరాజు అతనియెడ గల గౌరవభావము చేత అతని మాట కాదనలేదు' (పేజి.51), అన్నారు. ఆ తరువాత ఫజులుల్లాహ్ ఖాన్‌ను అల్లూరి సీతారామరాజు 'బాబా' అని పిలిచినట్టుగా కూడా కె.రాజ్యలక్ష్మి 'తెలుగు వెలుగు గ్రంథంలో వెల్లడిచేయడాన్ని బట్టి అల్లూరి సీతారామరాజుకు డిప్యూటి కలెక్టర్ ఫజులుల్లాహ్ ఖాన్ పట్ల ఎంతటి, గురుభావం – గౌరవభావం ఉన్నదో విశదమౌతుంది.

ఈ విధంగా అల్లూరి సీతారామరాజు ఆరంభించిన మన్యం పోరాటానికి ఫజులుల్లా ఖాన్ ఆరంభం నుండి క్రియాశీలక తోడ్పాటు అందించారు. ఆంగ్ల ప్రభుత్వం అల్లూరి మీద కన్నేసిన తరువాత ఆయన మన్యంలో స్థిరపడేందుకు సాగించిన ప్రయత్నాలకు ఫజులుల్లా ఖాన్ పూర్తిగా చేయూత ఇచ్చారు. వ్యవసాయం ముసుగులో అల్లూరి మన్యంలో స్థిరపడి మన్యం ప్రజలను ఆంగ్లేయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విప్లవింప చేయడంలో ఫజులుల్లా ఖాన్ ఎంతగానో తోడ్పడ్డారు. అల్లూరి సీతారామరాజు తనకు కావాల్సిన భూమిని ప్రభుత్వం నుండి పొందేందుకు ఫజులుల్లా ఖాన్ ద్వారా అర్జీ పంపుకున్నారు. ఈ విషయమ్కె అప్పటికే ఓ నిర్ణయానికి వచ్చి ఉన్న ఫజులుల్లా ఖాన్ అర్జీ తయారిలో అల్లూరికి సహకరించారు. ఈ అర్జీని అల్లూరి రామరాజు పక్షాన ఫజులుల్లా ఖాన్ స్వయంగా తయారు చేయించారు. ఈ విషయాన్ని చరిత్ర పరిశోధకులు డాక్టర్ గోపరాజు నారాయణరావు ట'ఆకుపచ్చ సూర్యోదయం (మన్యం వీరుడు అల్లూరి గాథ), హైదరాబాద్, 2107 (పుట.101)ఊ లో వివరించారు. అనాడు అల్లూరి సీతారామరాజు, ఫజులల్లాహ్ ఖాన్ ల మధ్య సాగిన మన్యం పోరాట వివరాలను – విషయాలను – విశేషాలను దృశ్యమానంగా ఆయన వివరించారు.



ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న మన్యం పోరాటానికి చేయూత ఇవ్వటం ఎంతటి ప్రమాదకర ఆంగ్ల ప్రభుత్వంలో ఉన్నతాధికారి అయినటువంటి ఫజులుల్లా ఖాన్‌కు తెలియదా? ఆ ప్రమాదం తెలిసి కూడా ఆయన అల్లూరి సీతారామరాజుకు ప్రేరణ, రక్షణ, కల్పించడం ద్వారా ఆయనలో గూడు కట్టుకుని ఉన్న మాతృభూమి పట్లగల గౌరవం, ప్రజల పట్ల కిరాతకంగా వ్యవహరిస్తున్న ఆంగ్ల ప్రభుత్వం, ఆంగ్లేయాధికారుల పట్ల వెల్లువెత్తుతున్న వ్యతిరేకత విదితమౌతుంది. ఆయన 'కంఠానికి ఉరిబెట్టి' ఆంగ్ల ప్రభుత్వము 'తన ఆగ్రహాన్ని లోకమునకు ప్రకటించే' స్థాయిలో (ఉరిశిక్ష విధింపు తప్పని స్థాయి) ఫజులుల్లా ఖాన్ మన్యం ప్రజల పక్షాన నిలచి, ఆంగ్ల ప్రభుత్వ వ్యతిరేక చర్యలను చేపట్టి, మన్యం ప్రజలలో విప్లవాగ్నులు రగిలించేందుకు వ్యూహాత్మకంగా అల్లూరి సీతారామరాజుతో కలసి ముందుకు సాగారు. ఈమేరకు ఆంగ్లేయ ప్రభుత్వం నుండి ఎదురు కాగల అన్ని కష్ట – నష్టాలకు డిప్యూటి కలెక్టర్ ఫజులుల్లాహ్ ఖాన్ సిద్ధమ్కెనట్టు అర్థమౌతుంది. ఈ విధంగా అల్లూరి సాగించిన పోరాటానికి ప్రత్యక్షంగా / పరోక్షంగా చేయూతనిచ్చిన డిప్యూటి కలెక్టర్ ఫజులుల్లాహ్ ఖాన్‌కు మన్యం పితూరి / మన్యం పోరాట చరిత్ర సరైన న్యాయం చేయలేదు. ఆయన త్యాగాన్ని, సాహస చర్యలను శ్రీ పొన్నలూరి బయటపెట్టేంత వరకు స్వాతంత్ర్య సమరయోధుడు ఫజులుల్లాహ్ ఖాన్ పాత్ర ఎవ్వరికీ తెలియకపోవడం విచారకరం. అల్లూరి మన్యం పోరాటానికి అన్ని విధాల అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ చివరి వరకు తీవ్ర వ్యాధిగ్రస్తులయ్యి 1922 జుల్కె 27న అంతిమ శ్వాస విడిచారు (అల్లూరి సీతారామరాజు, పొన్నలూరి రాధాకృష్ణమూర్తి, పుట. 47).

===

**(డిప్యూటి కలెక్టర్ ఫజులుల్లాహ్ ఖాన్ గురించి మనం అందించిన సమాచారం ఆధారంగా ఆయన చిత్రాన్ని ఇలా రూపొందించింది)**

**సయ్యద్ నశీర్ అహమ్మద్**
91 9440241727.

# దానశీలురు... దైవానుగ్రహులు




స్థిర లక్ష్యంతో బ్రతకాలంటూ పెద్దలు చెబుతారు. లక్ష్యంతో పాటు విలక్షణంగా బ్రతికితే సదరు జీవితానికి సరైన చక్కని అర్థం ఉంటుంది. లక్ష్యం, విలక్షణం ఈ రెండింటినీ కలిగి జీవిస్తే విలక్షణ జీవన శైలి గల మహానుభావులుగా గుర్తుండిపోతారు. చిరస్మరణీయం వారు ఉంటారు. ఉదాహరణకు దివంగత రాష్ట్రపతి శ్రీ అబ్దుల్ కలాం గారు నిజాయితీకి, సరళమైన జీవన విధానానికి నిర్వచనంగా నిలిచిపోయారు. ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణను పాటించి దేశ అత్యున్నత పౌర పురస్కారం అయిన భారతరత్నతో గౌరవించబడ్డారు. స్పష్టమైన లక్ష్యంతో పాటు విలక్షణమైన జీవనశైలిని కలిగిన మహా గొప్ప వ్యక్తి కలాం గారు.

మరో విశిష్ట లక్షణాలు గల వ్యక్తి రతన్ టాటా. ఈయన గారి గొప్పతనం వర్ణించలేము. 1991లో నేను ముంబైలో చదివే సమయంలో... వీకెండ్ లో పట్టణాన్ని చూడడానికి వెళ్లేవారం. ఒకనాడు పెద్ద బంగళా ముందు నడుస్తూ వెళ్తుంటే, ఆ భవనం రతన్ టాటా గారికి చెందినదని తెలిసి ఆగి పరిశీలిస్తున్నా%శీ%. ఇంతలో సాధారణ కారు వచ్చింది. యాదృచ్ఛికంగా చూస్తే ఆ కారులో రతన్ టాటా గారున్నారు. సింపుల్ గా కారు దిగి నడుచుకుంటూ వెళ్లిపోయారు. ఆయన గారి సింప్లిసిటీని ప్రత్యక్షంగా చూసాము. గ్రేట్ పర్సన్. అటువంటి గొప్ప వ్యక్తి తన వ్యక్తిగత సహాయకుని ఎంపిక కోసం ఇంటర్వ్యూ నిర్వహించే సమయంలో..... సదరు ఇంటర్వ్యూకు వచ్చిన ప్రతి వారికి ఒక ప్రశ్న వేశారు ! నీకు ఈ రాత్రి దేవుడే కనిపించి వెయ్యి కోట్ల నిధి ఇస్తూ, దీన్ని తెల్లారే లోపే ఖర్చు చేయాలనీ, ఆ ఖర్చు మాత్రం నీకోసం నీ కుటుంబం కోసం మాత్రం కాకుండా ఉండాలి. దీనికి నువ్వు ఏం చేస్తావు? అని అందర్నీ ప్రశ్నిస్తే ఎవరూ ఆశించే జవాబు చెప్పేలేకపోతారు. చివరికి ఒక వ్యక్తి మాత్రం – సార్ అదే, ఒకవేళ నిజంగా జరిగితే అప్పటికప్పుడే మీరు నడుపుతున్న వృద్ధాశ్రమానికి విరాళంగా ఇస్తానన్నాడట. అంతే ఆ గొప్ప ఉద్యోగం ఆయనకే వచ్చేసింది. ఇక్కడ హైలైట్ ఏంటంటే దానగుణం. దానగుణం మహా గొప్ప సుగుణం. అయితే ఈ దానగుణం అనేది స్వతహాగానే ఉండాలి. దానగుణం లేని వారి సంపద అంతా వృధా! ఈ సత్యాన్ని మారద వెంకయకవి తన పద్యంలో స్పష్టం చేశారు. ఒకసారి గమనించండి.

*దాన పరోపకార గుణధన్యత చిత్తములోన*
*నెప్పుడున్ లేని వివేక శూన్యునకు లేములు*
*వచ్చిన వేళ సంపదల్ పూనిన వేళ నొక్క*
*సరిపోలును జీకునకర్ధరాత్రి యందైన*
*నదేమి పట్టపగలైన నదిమియు లేదు భాస్కరా!*

దీని భావం: దాన, పరోపకార గుణాలు సహజంగా లేని అవివేకికి ఎంత సంపద, డబ్బు ఉన్న అంతా వృధానే. అతడికి సంపద కలిసి వచ్చినా, పేదరికం వచ్చినా పెద్ద తేడా ఏమీ ఉండదు. ఎందుకంటే... అతడు ఏ స్థితిలోనూ దానం చేయడు. ఎలాగంటే..... గుడ్డివారికి రాత్రయినా, పగలైనా ఒక్కటే కదా! అని అంటారు, మారద వెంకయకవి గారు. బీదల యెడల దాతృత్వము, ఔదార్యము చూపుట గొప్ప విలక్షణము. బీదలను కనికరించువారు ధన్యులు. బీదల యందు లక్ష్యముంచుతూ వారికి చేతనైనంత సహాయం చేయవలెనని స్పష్టం చేయబడింది. బీదలకు సహాయం చేయడం అనేది పుణ్యకార్యమే. ధర్మము చేయవలెనన తృష్ణ మరియు దాతృత్వము ధన్యకరమైనవనీ స్పష్టం చేయబడింది. అలాగే పేదల గూర్చి వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటే దేవతలు సంతోషిస్తారని చెప్పబడింది. మదర్ థెరిసా చేసిన పని ఇదే కదా! అయితే దానధర్మాలు పూర్తి సదుద్దేశంతో చేయాలి. అవసరం ఉన్న వ్యక్తికి కరెక్టుగా ఆ సమయంలోనే సహాయం చేస్తే అది ధర్మంగా ఉంటుంది. దాతకు తగినంత ధనము, దానిని గ్రహించడానికి ఉత్తముడైన వ్యక్తి దొరకడం సముచితం. దాతల్లో పేరుగాంచిన బలి చక్రవర్తి, కర్ణుడు, శిబి చక్రవర్తి లాంటి గొప్ప వ్యక్తుల గురించి చదవడం, చదివించడం. పిల్లలకు వివరించడం శ్రేయస్కరం. ఇచ్చిన మాట తప్పకపోవడం, తాను సంపాదించిన దానిలో శక్తి మేరకు దానం చేయడం, తన ఇంటికి వచ్చిన అతిథి, అభ్యాగతులను ఆదరించడం అనేవి మహా గొప్ప గుణాలు గా చెప్పబడ్డాయి.



ఇక బలి చక్రవర్తి విషయంలో– కీర్తిమంతుడైన బలి చక్కని సందేశాన్ని ఇచ్చారు. అదేమనగా... ఇచ్చిన మాట తప్పుట పాపమే. ఎటువంటి చెడు పని చేసిన వాడినైనా భరిస్తాను కానీ ఇచ్చిన మాట తప్పిన వాడిని మాత్రం భరించలేనని భూమాత అంటుంది అన్నారు. క్లుప్తంగా– మాట ఇవ్వద్దు. ఇస్తే తప్పొద్దు. మాటకై నిలబడాలి. నాకు నరకం దాపురించిన సరే, నాకు దుర్మరణం వచ్చిన సరే, నా వంశం అంతా నశించిన సరే, ఏమైనా కానీ, నేను ఆడిన మాట తప్పను అన్నాడు బలి చక్రవర్తి. అవును, ఎన్ని కష్టాలకు, నష్టాలకు గురైనా, పేదరికం దాపురించినా, చివరికి ప్రాణానికి, సంపదకు చేటు వచ్చినా విలక్షణ వ్యక్తులు మాట తప్పరు. నిజంగా వారు ధన్య జీవులు. అయితే దానాలన్నీ వేటికి వాటికవే గొప్పవి. గొప్ప పరమార్థం కలవి. రక్తదానం, అవయవదానం, వస్త్రదానం, అన్నదానం, విద్యాదానం ఇలా అనేకం వున్నా వేటి ప్రత్యేకతలు వాటికే సొంతం. అన్ని పుణ్యకార్యలే! పుణ్యకార్యాలు చేయడం వలన జీవితం పరిమళిస్తూ చక్కని పరమార్థాన్ని కలిగిస్తుంది. దానాలన్నింటికీ దేని ప్రత్యేకత దానికుంటే విద్యాదానం మరింత విశిష్టమైనది. ఎందుకంటే విద్యావంతులే స్వేచ్ఛవంతులు మరియు విద్యాదానం సర్వదాన ప్రధానంగా చెప్పబడింది. ఎందుకంటే విద్య వజ్రం లాంటిది. వజ్రాన్ని వివిధ కోణాల నుంచి చూసినప్పుడు వివిధ రంగుల్లో కనిపిస్తుంది. జిగేల్ మంటుంది. వ్యక్తిని స్వావలంభకుడిగా, నిస్వార్థిగా తయారు చేసేదే విద్య. విద్యను గలవారు వెలుగులో, వెలుగుతూ అజేయులుగా ఉంటూ ఇతరులకు మేలు చేస్తుంటారు. వారు వెలుగులో పయనిస్తూ ఇతరులకు వెలుగు బాటను చూపుతుంటారు. క్లుప్తంగా విద్య ౦– సత్యము ౦– జ్ఞానము – ౦– వెలుగు ౦– కీర్తిగా చెప్పవచ్చు. అవును విద్య (చదువు) అన్నింటిని చక్కదిద్దుతుంది కూడా! అందుకే విద్యకు సాటి మరోటి లేదు. విద్య గలవారు విలువలను ఆపాదించినవారు పరిణతి గల వ్యక్తులుగా క్రమశిక్షణతో క్రమబద్ధంగా జీవిస్తూ కీర్తి గడిస్తారు. అందుకే విద్య జీవితాంతపు ప్రక్రియగా ఉంటుంది. ధర్మాన్ని అనుసరిస్తూ, విలువలతో జీవిస్తూ, ఖచ్చితంగా అవసరం ఉన్నవారికి ఆపన్న హస్తం అందించేవారు కీర్తిమంతులు, వారు ధన్యులు. వారిని సృష్టి యావత్తు ప్రేమిస్తుంది. వారిని చూస్తూ సృష్టి అమితంగా గర్విస్తుంది.

**డాక్టర్ ఎం ప్రభుదయాల్**
**మాజీ సెనేట్ మెంబర్ – కాకతీయ యూనివర్శిటీ**
**జీవిత సభ్యుడు – ఐఏటిఈ**
**మండల విద్యాశాఖ అధికారి – కొత్తగూడెం.**

# అంతర్గతంగా ప్రకాశించాలి

భక్తి

మన ప్రాచీన సంప్రదాయాలు, సంస్కృతి ఎంతో జ్ఞానాన్ని, వివేకాన్ని ప్రతిబింబిస్తాయి. దీపావళి పండుగ అనంతరం ప్రారంభమయ్యే కార్తీక మాసమంతా... ప్రజలు తమ ఇళ్లను దీపాలతో అలంకరిస్తారు. అంతర్గతంగా మనలోని చీకటిని తొలగించుకోవడానికి జ్ఞానమనే దీపం కావాలని ఇది సూచిస్తుంది. రావణ వధ అనంతరం శ్రీరాముడు అయోధ్యకు, స్వదేశానికి తిరిగివచ్చినందుకు గుర్తుగా దీపావళి జరుపుకుంటారు. అంతేకాదు, మరొక రాక్షస రాజు నరకాసురుని మరణాన్ని కూడా దీపావళి పండుగ సూచిస్తుంది. అతనితో ముడిపడిన అందమైన కథ ఒక ఒకటి ఉంది. శ్రీ కృష్ణుని చేతిలో ఓడిపోయి చనిపోబోతుండగా, జీవితాంతమూ తాను చేసిన పాపాలు గుర్తుకువచ్చి నరకాసురునికి పశ్చాత్తాపం కలిగింది. అప్పుడతడు, తాను జీవించినంత కాలమూ అష్టకష్టాలూ అనుభవించిన ప్రజలు, తాను చనిపోతున్నందుకు గుర్తుగా దీపాలు వెలిగించి ఆనందంగా గడపాలని శ్రీకృష్ణుడిని కోరుకున్నాడు. కృష్ణుడు అనుగ్రహించాడు. ఆ విధంగా శ్రీకృష్ణుని వరం వలన నరక చతుర్దశి పండుగరోజు అయింది. నరకాసురుడు పదహారు వేలమంది స్త్రీలను తన వద్ద బందీలుగా ఉంచుకున్నాడు. అతని మరణానంతరం వారందరికీ దిక్కు తోచక ప్రాణత్యాగానికి నిశ్చయించుకున్నారు. తమ ఇంటి పేరు ఇప్పుడు నరకాసురుడితో ముడిపడి ఉన్నందున, తాము పుట్టినింటికి తిరిగివెళ్లినా ప్రజలు ఆదరించరని, తమపై రాళ్లు రువ్వుతారని, కాబట్టి చనిపోవడమే మేలని వారు రోదించారు. అపుడు శ్రీకృష్ణుడు వారిని ఓదార్చి, 'ఆనాటి నుంచి మిమ్మల్ని నా భార్యలుగా స్వీకరిస్తున్నాను. మీరు నన్ను మీ భర్తగా చెప్పుకోండి. ఆ విధంగా నా ఇంటి పేరు మీకు వస్తుంది. మీరు సురక్షితంగా ఉంటారు' అని చెప్పాడు. అలా నరకాసురుడి రాణులంతా గోపికలుగా మారి శ్రీకృష్ణుని మహిమలను గానం చేస్తూ జీవించారు. దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం మాత్రమే కాదు, దానిలో అంతకు మించిన అర్థం ఉంది. బుద్ధ భగవానుడు చెప్పినట్లుగా, 'మీకు మీరే వెలుగుగా ఉండండి. మనలో ప్రతి ఒక్కరమూ ఒక దీపం మాత్రమే వెలిగిస్తే సరిపోదు. ప్రపంచంలోని చీకటిని ఒక్కరే తొలగించలేరు. ఈ చీకటిని పారద్రోలేందుకు, ప్రతి ఒక్కరూ తమ లోపలి నుంచి ప్రకాశించాలి. తమలోని అంతర్గత కాంతిని ఇతరులతో పంచుకోవాలి. మీరే ప్రకాశం, వెలుగు అని గుర్తించడమే దీపావళి యొక్క సారాంశం. అందుకే బుద్ధుడు సంఘాన్ని సృజించాడు. దాని ద్వారా అనేక మనస్సులు జ్ఞానంతో వెలిగిపోతాయి. ఎక్కువమంది ప్రజలు జ్ఞానంలోకి మేల్కొన్నప్పుడు, మనం సంతోషకరమైన, దివ్యమైన సమాజాన్ని సృష్టించగలుగుతాము. దాని కోసం మనం ప్రపంచంలోని నలుమూలలకూ జ్ఞానాన్ని వ్యాపింపజేయాలి. జీవితంలో మనం వివిధ రకాల వ్యక్తులతో సంభాషిస్తాము. కొందరితో మనం కలిసిపోతాం, మరికొందరితో కలవము. కొందరు మీకు వ్యతిరేకంగా మారవచ్చు. లేదా మీరే వారికి వ్యతిరేకంగా మారవచ్చు. ఏదేమైనా, చివరికి మీరు వారిని ఇష్టపడకపోవచ్చు. ఈ విధంగా మనస్సు రాగద్వేషాలలో చిక్కుకుపోతుంది. అందుకే ఈనాటికీ చాలా గ్రామాల్లో, అందరికీ, బద్ధ శత్రువులకు కూడా ఈ రోజున మిఠాయిలు పంచే సంప్రదాయం ఉండటం మీరు చూడవచ్చు. కాబట్టి మీరు ఎవరినైనా మీ శత్రువుగా, లేదా మీకు నచ్చని వ్యక్తి అని భావిస్తే, వారితో మీరు మిఠాయిలు పంచుకున్నప్పుడు, మీరు వారిని కలిసినప్పుడు, ఆ చేదు భావన కరిగిపోతుంది. హృదయం మృదువుగా మారుతుంది. మనస్సు... ప్రేమ, సానుకూలత, వేడుకలతో నిండిపోతుంది. దీపావళి అంటే మనకు గతంలో ఇతరులపై కలిగిన బాధను, కోపాన్ని, ద్వేషాన్ని సమష్టిగా విడిచిపెట్టి, చీకటి నుంచి వెలుగులోకి వెళ్లడం.



# నవతార

## ఏ టైమ్‌లో బీపీ చూసుకుంటే కరెక్ట్‌గా వస్తుంది?

మన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో రక్తపోటు (బీపీ)ను క్రమం తప్పకుండా పర్యవేక్షించుకోవడం చాలా కీలకమైన అంశం. రోజూ నిర్దిష్ట సమయాల్లో బీపీని చెక్ చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి, సరైన చికిత్స తీసుకోవడానికి వీలవుతుంది. వైద్య నిపుణులు కూడా ఇదే విషయాన్ని నొక్కి చెబుతున్నారు.
రక్తపోటు ఎక్కువగా ఉన్నా లేదా తక్కువగా ఉన్నా చాలా సందర్భాల్లో ఎలాంటి లక్షణాలు బయటకు కనిపించవు. దీనివల్ల తెలియకుండానే శరీరంలోని ముఖ్యమైన అవయవాలు కాలక్రమేణా దెబ్బతినే ప్రమాదం ఉంది. రోజూ బీపీని చెక్ చేసుకోవడం ద్వారా రక్తపోటులో వచ్చే హెచ్చుతగ్గులను గమనించి, మన ఆరోగ్యంపై దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇలా చేయడం వల్ల హైపర్‌టెన్షన్ (అధిక రక్తపోటు) వంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి, తీవ్రమైన గుండె జబ్బులు రాకుండా నివారించుకోవచ్చు.
వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, రక్తపోటును ప్రతిరోజూ రెండుసార్లు చెక్ చేసుకోవడం మంచిది. మొదటిసారి ఉదయం నిద్రలేచిన గంటలోపు, అల్పాహారం తీసుకునే ముందు, వ్యాయామానికి ముందు లేదా ఏవైనా మందులు వేసుకునే ముందు చూడాలి. ఈ సమయంలో బీపీ రీడింగ్ శరీర సహజ ధోరణికి అనుగుణంగా కొంత ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఇది ఒక కచ్చితమైన ప్రాథమిక అంచనాను ఇస్తుందని ధర్మశిల నారాయణ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజీ డైరెక్టర్ డాక్టర్ సమీర్ కుబ్బా తెలిపారు. "ఉదయం పూట తీసుకునే రీడింగ్, రోజులోని సహజ శారీరక లయల కారణంగా రక్తపోటు ఎలా ఉందో స్పష్టమైన ఆధారాన్ని అందిస్తుంది," అని ఆయన వివరించారు.

# అమ్మే నాకు స్ఫూర్తి!



నటి ఐశ్వర్య అంటే తెలియని తెలుగు బుల్లితెర ప్రేక్షకులు ఉండరు. 'నా పేరు మీనాక్షి'తో తెలుగువారిని పలకరించిన ఈ కన్నడ కస్తూరికి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే! 'సర్వమంగళ మాంగళ్యే' సీరియల్‌తో ఐశ్వర్య ఇంటింటా అభిమానులను సంపాదించుకున్నది. కన్నడ సినిమాల్లోనూ తళుక్కుమన్న ఈ నటి 'ముక్కుపుడక' సీరియల్‌తో అలరిస్తున్నది. వరుస అవకాశాలతో ప్రేక్షకుల మది దోచుకున్న బుల్లితెర బ్యూటీ ఐశ్వర్య పంచుకున్న కబుర్లు..

చిన్నప్పటి నుంచీ అమ్మ కష్టం, ధైర్యం చూస్తూ పెరిగా. ఆమెనే స్ఫూర్తిగా తీసుకున్నా. ఎన్ని కష్టాలు ఎదురైనా అమ్మ ఒంటరిగా ఎదుర్కొన్నది. సమాజాన్ని ఎదిరించి నిలబడింది. అమ్మే నాకు స్ఫూర్తి. పెండ్లయిన కొన్నిరోజులకే అమ్మకు అత్తింటి ఆరళ్లు, భర్త ఈసడింపులు మొదలయ్యాయి. దిక్కుతోచని పరిస్థితుల్లో నేను కడుపులో ఉన్నప్పుడే అమ్మ ఒంటరి జీవితాన్ని ప్రారంభించింది. నా కోసం అమ్మ తన జీవితాన్నే త్యాగం చేసింది. నాన్న అనే ఎమోషన్ నా లైఫ్‌లో లేదు. అమ్మకు నటన అంటే ఇష్టం. తను నటి కావాలనుకుంది. కానీ తనని ఎవరూ ప్రోత్సహించలేదు. దాంతో నన్ను నటిగా తెరపై చూడాలనుకుంది. అందుకే నన్ను థియేటర్‌లో చేర్పించింది. పదో తరగతిలో ఉన్నప్పుడు థియేటర్ క్లాస్‌లో జాయినయ్యా. ఇంటర్ పూర్తవగానే ఆడిషన్స్ ఇవ్వడం ప్రారంభించా. నటిస్తూనే బీబీఎమ్ పూర్తిచేశా.

**అన్ని చానెల్స్‌లో..**

ఏషియానెట్ కన్నడలో ప్రసారమైన 'అనురూప' నా మొదటి సీరియల్. ఆ తర్వాత కలర్స్ చానెల్ కోసం అర్కా ప్రొడక్షన్లో 'గిరిజా కల్యాణ' చేశా. అదే నిర్మాణ సంస్థ ద్వారా తెలుగులో మొదటి అవకాశం వచ్చింది. 'నా పేరు మీనాక్షి' నా ఫస్ట్ తెలుగు ధారావాహిక. దాంతో నాకు మంచి పేరొచ్చింది. కన్నడ సీరియల్ 'అగ్నిసాక్షి' రీమేక్ 'సర్వమంగళ మాంగళ్యే'లో కూడా నేనే నటించాను. స్టార్ విజయ్ చానెల్ కోసం ఓ తమిళ ధారావాహికలోనూ నటించాను. జీ తెలుగులో 'ముక్కుపుడక' నా మొదటి ప్రాజెక్ట్. ఇలా అన్ని చానెల్స్ నన్ను ఆదరించాయి. తెలుగు ప్రేక్షకుల అభిమానంతో నటిగా నా ప్రస్థానం హ్యాపీగా కొనసాగుతున్నది.

**పెండ్లి తర్వాత..**


మా తాతయ్య జర్నలిస్ట్. చిన్నప్పటి నుంచీ సినీపరిశ్రమ, నటన మీద అవగాహన ఉంది. రోజూ ఆయన రాసే ఆర్టికల్స్ చదివేదాన్ని. లాక్‌డౌన్‌లో నా పెండ్లి జరిగింది. తర్వాత కూడా సీరియల్స్‌లో కొనసాగాలని నిర్ణయించుకున్నా. కుటుంబంతో గడపడానికి నెలలో కొన్ని రోజులు గ్యాప్ తీసుకుంటున్నాను. కన్నడలో రెండు సినిమాల్లో నటించా. స్టార్ హీరో యష్ చెల్లెలుగా, శివరాజ్ కుమార్ సినిమాలో ఓ పాత్రలో నటించా. అలాంటి స్టార్ హీరోలతో పనిచేయడం నిజంగా నా అదృష్టం. వాళ్ల నుంచి చాలా విషయాలు నేర్చుకున్నా. ముఖ్యంగా పనిపట్ల వారు చూపే శ్రద్ధ, పాత్రలో లీనమయ్యే తీరు నన్నెంతో ప్రభావితం చేశాయి. సెట్‌లో మంచి సలహాలు ఇచ్చేవాళ్లు. టాలీవుడ్ స్టార్ హీరోలందరి సినిమాలు చూస్తుంటాను. ఒక మంచి మైథలాజికల్ పాత్రలో నటించాలన్న కోరికైతే ఉంది. అది ఎప్పటికి నెరవేరుతుందో చూడాలి.

**సౌందర్యతో పోలిక..**

చాలామంది నన్ను సౌందర్య అని పిలుస్తారు. ఆ మహానటి పోలికలు నాలో ఉన్నాయంటారు. అంత గొప్ప నటితో పోల్చడం చాలా సంతోషంగా ఉంటుంది. నటనలో ఎవ్వరినీ అనుకరించను. నాకంటూ ప్రత్యేకమైన శైలి ఉండాలనుకుంటాను.

# లైంగిక శక్తిని పెంచే దొండకాయ కూర!

పాక శాస్త్రవేత్త క్షేమశర్మ కూరగాయల్లో రెండో స్థానాన్ని బింబీఫలం... అంటే దొండకాయకు ఇచ్చాడు. మనం కూడా వంకాయ తరువాత అంతటి ప్రాముఖ్యతని దొండకాయకే ఇస్తాం. ఆరోగ్యం విషయంలో వంకాయంటే కొందరికి భయం ఉండవచ్చు... పడుతుందో పడదో అని! కానీ, దొండకాయతో



**అలాంటి భయం ఎవరికీ ఉండదు.**
**బింబీ ఫలం స్వాదు శీతం రక్తపిత్తప్రణాశనం!**
**స్తంభనం లేఖనం చాతివిబంధాధ్మానకారకమ్!!**

అంటే దొండకాయ వల్ల ఎటువంటి హాని ఉండదని ఈ శ్లోకార్థం. లేత దొండకాయల్నే కూరకి ఎంచుకోండి. ఉప్పు కలిపిన నీళ్లలో కొద్దిసేపు నానబెట్టి, బాగా కడగండి. పొడి వస్త్రంతో తుడిచాకే ముక్కలు తరగండి. చక్రాల్లా, నిలువుగా, చిన్నచిన్న ముక్కల్లా... కూర వండే తీరునుబట్టి దొండను ఎలాగైనా తరగొచ్చు. అలా తరిగిన ముక్కల్ని ఉప్పు వేసి పిండితే అందులో నీరు పోయి, కూర పొడిపొడిగా ఉంటుంది. నీటిని తీసేయటం అనేది తప్పనిసరేమీ కాదు. నేతిలోనో, నూనెలోనో వేయించేటప్పుడు నీటిని పిండిన ముక్కలైతే నూనెని పీల్చకుండా, మెత్తగా తినడానికి అనుకూలంగా ఉంటాయి. పిండకుండా వేయిస్తే నూనె పీలుస్తాయి. గట్టి చెక్కల్లా ఉంటాయి. ఇలాంటి ఇంకొన్ని కూరలు ఎలా చేయాలో చూద్దాం...

**ఇంగువ- మిరియాలతో కూర...**

బాండీలో కాగుతున్న నూనెలో కొద్దిగా ఇంగువనీ, లేత దొండ ముక్కల్ని వేసి దోరగా పైపైన వేగనివ్వండి. నల్లగా మాడేలా వేగితే అది అనారోగ్యకరం. బ్లాటింగ్ పేపర్ లేదా టిష్యూ పేపర్ మీద ఈ ముక్కలుంచి నూనెని తుడిచేస్తే మరీ మంచిది. ఈ ముక్కల్ని మళ్లీ బాండీలోకి తీసుకుని కొద్దిగా నెయ్యి వేసి, మిరియాల పొడి, ఉప్పు ఈ ముక్కల మీద చల్లి, తేలికగా వేయించి దించేయండి. ఇలా వండిన దొండకాయ వేపుడు కూర జీర్ణ శక్తిని పెంచుతుంది. ఏ కూరగాయనైనా దానికి మించిన ఉష్ణోగ్రత ఇచ్చి వేయించినా, ఉడికించినా అది హానికరం అవుతుందని, సన్న సెగన తేలికగా వండాలని గుర్తుంచుకోవాలి.

**మజ్జిగతో ముద్ద కూర...**

ఒక చిన్న కప్పులోకి వేడివేడి నెయ్యి తీసుకుని, అందులో ఒక్కొక్క దొండకాయని రెండుమూడుసార్లు ముంచి తీయండి. బాండీలోకి ఈ నేతి దొండకాయల్ని తీసుకుని, సన్న సెగన కలియబెడుతూ పైపైన వేగనివ్వండి. మూడు వంతులు వేగిన తరువాత మీకు కావలసిన సుగంధ ద్రవ్యాలు, సైంధవ లవణం తగు మోతాదులో కలిపి మరికొద్దిసేపు వేయించండి. ఇప్పుడు చక్కగా చిలికిన చిక్కటి మజ్జిగని ఈ ముక్కలు మునిగేవరకూ పోసి, తడి ఆరేదాకా ఉడకనివ్వండి. ముద్ద కూరలాగా దగ్గరకు వచ్చాక కొత్తిమీర వగైరా కలిపి పొయ్యి మీద నుంచి దించేయండి. ఇలా చేసిన దొండ కాయకూర జాఠరాగ్నిని పెంచుతుందన్నాడు క్షేమశర్మ.

**దొండకాయ పెరుగుపచ్చడి...**

వంకాయతో బజ్జీ పెరుగు పచ్చడి చేసుకున్నట్టే లేత దొండకాయతోనూ చేసుకోవచ్చు. దొండకాయల తల, తోక భాగాలు తరిగి, నూనె లేదా నెయ్యి పట్టించి 'అంగారభర్జితం బింబీఫలం'... అంటే ఈ దొండకాయల్ని నిప్పుల మీద లేదా గ్రిల్ సాయంతో గ్యాసు పొయ్యి మంట మీద ఉంచి, మరీ నల్లగా మాడకుండా లోపలి భాగం సమంగా ఉడికేలా తిప్పుతూ కాల్చండి. ఉడికిన తరువాత మెత్తగా నూరి, పెరుగులో ఉంచి తగినంత ఉప్పు, కొత్తిమీర, ఆవపిండి వగైరా కలిపి, ఇంగువ తాలింపు పెట్టిన కమ్మని పెరుగు పచ్చడి జీర్ణశక్తిని పెంచుతుంది. అమీబియాసిస్ లాంటి వ్యాధులు, అల్సర్లతో బాధపడేవారికి ఇది మేలు చేస్తుంది.

నిప్పుల మీద కాల్చే అవసరం లేకుండా దొండకాయ ముక్కల్ని ఉప్పు కలిపిన నీళ్లలో ఉడికించి, పెరుగులో కలిపి కొద్దిగా ఆవపిండి, కొత్తిమీర వగైరా చేర్చి, ఇంగువ తాలింపు పెట్టిన పెరుగు పచ్చడి కూడా కమ్మగా ఉంటుంది. పై గుణాలనే కలిగి ఉంటుంది. దొండకాయ కూరకు నెయ్యి, ఇంగువ, పెరుగు... ఈ మూడూ ఆరోగ్యదాయక సహచరులు.

దొండకాయ చాలా రుచిగా ఉంటుంది. చలవనిస్తుంది. రక్తస్రావం అయ్యే జబ్బుల్లో తప్పనిసరిగా తినదగిన ఔషధం. పురుషుల్లో లైంగిక శక్తిని పెంచుతుంది. దీనికి లేఖనం (జిడ్డుని తొలగించే) గుణం ఉంది. అంటే, రక్తనాళాల్లో కొవ్వు పేరకుండా చేస్తుంది. గుండె జబ్బులున్నవారు, బీపీ, మధుమేహం వ్యాధులున్నవారికి మేలు చేస్తుంది. అతిగా తింటే విరేచనాన్ని బంధిస్తుంది... ఉబ్బరాన్ని కలిగిస్తుందని క్షేమశర్మ హెచ్చరించాడు. చింతపండు, అల్లంవెల్లుల్లి మసాలాలు లేకుండా క్షేమశర్మ చెప్పిన పద్ధతిలో దొండకాయల్ని వండుకుంటే ఉబ్బరంలాంటి చెడు కలగకుండా ఉంటుంది.

# అందానికి డ్రాగన్ ఫ్రూట్!



'ప్రతి ముప్పై సంవత్సరాలకూ బతుకు తాలూకు ఆలోచన మారుతుంది. సినిమావాళ్లు దాన్ని ట్రెండ్ అంటారు. వ్యాపారవేత్తలు ఫ్యాషన్ అంటారు. రాజకీయ నాయకులు తరం అంటారు, మామూలు జనం జనరేషన్ గ్యాప్ అంటారు. అయితే, ప్రతీ జనరేషన్‌లోనూ ఓ ఆలోచనను ముందుకు తీసుకెళ్లేవారు అతికొద్దిమందే ఉంటారు. వాళ్లనే టార్చ్‌బేరర్స్‌గా అభివర్ణిస్తారు. ఈ సినిమా డైలాగ్ ఇప్పుడెందుకు? అంటే.. డ్రాగన్ ఫ్రూట్ పుట్టిన దేశాల్లోనూ ఆ ఫలానికి సంబంధించిన ఉప ఉత్పత్తులు లేవు. తొలిసారిగా తెలంగాణకు చెందిన మనస్విని రెడ్డి డ్రాగన్ ఫ్రూట్స్‌తో సౌందర్య సాధనాలు తయారు చేస్తున్నారు. ఆ గులాబీ ఫలం (డ్రాగన్ ఫ్రూట్) తొక్క, తోలు, గుజ్జు, రసం.. ఏదీ వృథా కానివ్వకుండా రైతన్నలకు అండగా నిలుస్తున్నారు. మనస్విని తండ్రి శ్రీనివాస రెడ్డి దేశంలోనే తొలిసారిగా ఆరుట్లలో డ్రాగన్ ఫ్రూట్స్ (గులాబీపండు) పండించి రికార్డు సృష్టించారు. ఓ ఆరోగ్య ఫలాన్ని జనానికి పరిచయం చేశారు. క్రమంగా ఈ పండువల్ల లాభాలు అందరికీ తెలిశాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది రైతులు సాగు చేస్తున్నారు. అయితే, ఇది కాయ నుంచి పండుగా రంగు మారేందుకు నాలుగైదు రోజుల సమయమే తీసుకుంటుంది. ఆ లోగా మార్కెట్ చేసుకోవాల్సిందే. లేకపోతే పగుళ్లు వస్తాయి. ఇక విక్రయానికి పనికిరావు. దీంతో కొన్నిసార్లు వృథా ఎక్కువగా ఉండేది. తండ్రితోపాటు మిగిలిన రైతుల కష్టానికి తగిన ప్రతిఫలం దక్కాలనే ఉద్దేశంతో.. డ్రాగన్ ఫ్రూట్‌తో ప్రయోగాలు ప్రారంభించారు మనస్విని. ఆ ప్రయత్నంలో విజయం సాధించారు కూడా. ఆ ప్రయోగాల ఫలితమే.. 'నేచురల్ హ్యూస్ బై మన్నూ' స్టార్టప్. రంగారెడ్డి జిల్లా ఆరుట్ల గ్రామానికి చెందిన వనిపల్లి మనస్విని రెడ్డికి చిన్నప్పటి నుంచీ వ్యవసాయంపై మక్కువ. క్లినికల్ న్యూట్రిషన్‌లో పీజీ చేశారు. కరోనా సమయంలో ఆమె తండ్రి సేద్యం సంక్షోభంలో పడింది. మిగిలిన రైతుల పరిస్థితీ అంతంతమాత్రమే. ఆయన పండించిన డ్రాగన్ ఫ్రూట్స్ ఎగుమతులు నిలిచిపోయాయి. దీంతో తీవ్ర నష్టం వాటిల్లింది. చెట్టు మీది పండు చెట్టు మీదే పగిలిపోతుంటే.. రైతుకు గుండె పగిలినంత పనయ్యేది. దీంతో తనే రంగంలోకి దిగారామె. ఆ పండ్లతో సౌందర్య సాధనాలు తయారు చేయాలని నిర్ణయించుకున్నారు. తన ఫామ్‌హౌస్‌లో ఓ ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నారు. తొలి దశలో ఇబ్బందులు ఎదురైనా.. వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకున్నారు. ప్రొఫెసర్ల సాయం తీసుకున్నారు. అందరి ప్రోత్సాహంతో అనుకున్నది సాధించారు మనస్విని. విస్తృత పరిశోధనల ఫలితంగా.. డ్రాగన్ ఫ్రూట్‌తో సబ్బులు, ఫేస్‌స్క్రబ్, బాత్‌సాల్ట్, లిప్ స్క్రబ్, లిప్‌బామ్, జామ్, వైన్, క్లీనింగ్ మాస్క్ వంటి అనేక ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. నిజానికి, డ్రాగన్ ఫ్రూట్‌ను ఎక్కువగా పండించే థాయిలాండ్, తైవాన్‌లలోనూ ఇలాంటి ఉత్పత్తులు లేవు. తన ఆవిష్కరణలకు ప్రభుత్వం నుంచి అనుమతులు రావడంతో మార్కెటింగ్ మొదలుపెట్టారు. ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో డ్రాగన్ ఫ్రూట్ ఉత్పత్తులు విక్రయిస్తున్నారు. తన తండ్రితో పాటు చుట్టుపక్కల గ్రామాల డ్రాగన్ ఫ్రూట్ రైతులకు మేలు చేసే ఉద్దేశంతో తమ ఫామ్‌హౌస్‌లో కోల్డ్ స్టోరేజ్ వసతిని కల్పిస్తున్నారు మనస్విని. దీనిద్వారా చుట్టు పక్కల గ్రామాల్లో ఓ వందమందికి ఉపాధి లభిస్తుంది. వందల టన్నుల పంటను నిల్వ చేయొచ్చు. గిట్టుబాటు ధర ఉన్నప్పుడే అమ్ముకోవచ్చు. గుజరాత్‌కు చెందిన ఆరోచ్ ఆగ్రో ప్రొడక్ట్స్‌వారు కూడా ఆరుట్ల వచ్చి మనస్విని ఉత్పత్తులను పరిశీలించారు. 'మార్పును అర్థం చేసుకోగలిగితేనే మార్కెట్‌లో నిలబడతాం. కొత్త ఆలోచనలే ఆంత్రప్రెన్యూర్‌కు ప్రాణం' అంటారు మనస్విని.
ముందుగా మా ఉత్పత్తులకు విస్తృతంగా ప్రచారం కల్పిస్తాం. ఆ తర్వాత కార్పొరేట్ స్థాయిలో స్టోర్స్ ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన ఉంది. ఇప్పటి వరకూ చాలా ఖర్చు చేశాం. త్వరలోనే వీహబ్‌ను సంప్రదిస్తాం. ఆ సంస్థ ఆర్థికంగా సాయం చేస్తే.. మా పని మరింత సులువు అవుతుంది. ప్రజలకు నాణ్యమైన, సేంద్రియ సౌందర్య సాధనాలు అందించడమే మా లక్ష్యం. డ్రాగన్ ఫ్రూట్‌కే పరిమితం కాకుండా మరిన్ని పండ్లపై ప్రయోగాలు చేసే ఆలోచన ఉంది. ఆ ప్రయత్నాలు కూడా ఫలిస్తే.. రైతులకు మరింత మేలు చేసినదాన్ని అవుతాను.

# నేను సగం.. నువ్వు సగం!



ఆభరణాలు ధరించడంలో అందం ఉంది, ఆనందమూ ఉంది. స్నేహితులు, ప్రేమికులు, భార్యాభర్తలు, తల్లీకొడుకులు, తండ్రీకూతుళ్లు.. ఒక్కో బంధానిది ఓ ప్రత్యేకత. ఆ అనుబంధంతో ముడిపడిన జ్ఞాపకాలను ఆభరణాలుగా మలుచుకుంటున్నారు చాలామంది. ఈ నగలు ఫ్రెండ్స్ జువెలరీ, కపుల్ జువెలరీ, బెస్టీ జువెలరీ పేరున అలరిస్తున్నాయి.
పెండ్లి, ఉద్యోగం, వ్యాపారం.. ఇలా రకరకాల కారణాలతో స్నేహితులు, తోబుట్టువులు, ప్రేమికులు, కొన్నిసార్లు దంపతులు కూడా దూరంగా బతకాల్సి వస్తున్నది. 'భౌతికంగా మనమధ్య ఎడబాటు అనివార్యమైనా, మానసికంగా మాత్రం అతిదగ్గరగా ఉంటున్నాం' అని చాటుకోవడానికి 'సగం..సగం' తరహా నగలను ఎంచుకుంటున్నారు చాలామంది. నువ్వు సగం, నేను సగం.. అన్న విషయాన్ని ప్రతీకాత్మకంగా చాటుకోవడానికి ఒకే నగను రెండు ముక్కలుగా చేసుకుని.. చెరొకటి ధరిస్తున్నారు. పేర్లు, పదాల లాకెట్స్ కూడా వస్తున్నాయి.
సీతాకోక చిలుక, తాళంచెవి, పూలు, ఆకులు.. ఇలా రకరకాల డిజైన్లతో పెండెంట్లు వస్తున్నాయి. ఎన్ని ఉన్నా ఈ జువెలరీలో హృదయాకారానిదే హవా. స్నేహితులంటే ఇద్దరే కాకపోవచ్చు. ముగ్గురు, నలుగురు కూడా ఉండవచ్చు. ఆ మిత్రబృందం కోసం కూడా అందమైన పెండెంట్లు లభిస్తున్నాయి. ఉంగరాలు, బ్రేస్‌లెట్లు, గాజుల్లోనూ ఈ చిహ్నాలు ఒదిగిపోతున్నాయి. బంగారం, వెండి, ప్లాటినం వంటి ఖరీదైన లోహాల్లోనే కాదు, ఈతరానికి నప్పేలా.. త్రెడ్, ఫ్యాబ్రిక్, లైట్‌వెయిట్, వన్‌గ్రామ్ గోల్డ్ వంటి వాటిలోనూ అందుబాటులో ఉన్నాయి.. ఫిఫ్టీ ఫిఫ్టీ ఆభరణాలు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్ | శనివారం | 17 । మే । 2025



# భారత మార్కెట్ల దమ్ము ప్రపంచానికి తెలిసింది



**ముంబై-నవభూమి:** గురువారం సెషన్‌లో ఏడు నెలల గరిష్ట స్థాయిని నమోదు చేసిన తర్వాత, మే 16 భారతీయ ఈక్విటీ సూచీలు ఒత్తిడిలో కదలాడాయి. అయినప్పటికీ నిఫ్టీ 25,000 మార్కుకు పైన ముగియడం విశేషం. మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 200.15 పాయింట్లు లేదా 0.24 శాతం తగ్గి 82,330.59 వద్ద ఉంది. నిఫ్టీ 42.30 పాయింట్లు లేదా 0.17 శాతం తగ్గి 25,019.80 వద్ద స్థిరపడింది. కాగా, నేటితో ముగిసిన ఈ వారంలో, %దీూజు% సెన్సెక్స్ 3.6 శాతం, నిఫ్టీ 50.. 4.2 శాతం పెరిగడం భారత మార్కెట్ల ధృడత్వాన్ని సూచిస్తుంది. ఒక పక్క అమెరికా టారిఫ్స్ గందరగోళం, మరో పక్క ఆపరేషన్ సింధూర్ యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ మన మార్కెట్లు ఏమాత్రం జంకలేదు.

ఇవాళ ప్రధాన సూచీల కంటే స్మాల్, మిడ్ క్యాప్ సూచీలు మెరుగైన పనితీరు కనబరిచాయి. %దీూజు% మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 1 శాతం పెరిగింది. రంగాల విషయానికొస్తే, మీడియా, విద్యుత్, %ఞూఖ%, రియాల్టీ, క్యాపిటల్ గూడ్స్ సూచీలు 1 నుంచి 1.7 శాతం పెరిగాయి. ఐటీ ఇండెక్స్ దాదాపు 1 శాతం తగ్గింది. నిఫ్టీలో భారత్ ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఆటో, అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, ఎటర్నల్ ప్రధాన లాభాలను ఆర్జించగా, భారతీ ఎయిర్‌టెల్, %జీూఔ% స్టీల్, ఇన్ఫోసిస్, %ూదీ×, ఎజూ% టెక్నాలజీస్ నష్టపోయాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్య యుద్ధం కారణంగా ఏప్రిల్‌లో తీవ్ర అమ్మకాల నుండి %ూఢా% 500 పూర్తిగా కోలుకోవడంతో వాల్ స్ట్రీట్ స్టాక్స్ గురువారం మిశ్రమంగా ముగిశాయి.




## మళ్లీ పెరిగిన బంగారం ధరలు.. ఎంతంటే..

**ముంబై-నవభూమి:** పసిడి ప్రియులకు ఊరటనిచ్చేలా గత కొంతకాలం నుంచి బంగారం ధరలు తగ్గతూ వచ్చాయి. నెల క్రితం లక్ష రూపాయల దగ్గర ట్రేడ్ అయిన స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఏకంగా 93 వేలకు పడిపోయింది. 22 క్యారెట్ల బంగారం 90 దిగువన ట్రేడ్ అవుతోంది. దీంతో శుభకార్యాలకు బంగారం కొనాలనుకున్న వారు షాపులకు ఎగబడ్డారు. మరికొంతమంది మాత్రం బంగారం ఇంకా కొంచెం తగ్గితే తీసుకుందామని అనుకున్నారు. అయితే, ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. బంగారం ధరలు పెరిగాయి. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది.

గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర 95130 దగ్గర ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87200 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71350 దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈ రోజు 18,22,24 క్యారెట్ల బంగారంపై 10 రూపాయలు పెరిగింది. 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర ఈ రోజు 95140 దగ్గర ట్రేడ్ అవుతోంది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 87210 దగ్గర ట్రేడ్ అవుతోంది. ఇక, 10 గ్రాముల 18 క్యారెట్ల ధర 71360 దగ్గర ట్రేడ్ అవుతోంది.

**వెండి ధరలు ఇలా..**గుడ్ రిటర్న్స్ వెబ్ సైట్ ప్రకారం.. హైదరాబాద్ నగరంలో వెండి ధరలు ప్రతీ నిత్యం తగ్గుతూ వెళుతున్నాయి. బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు స్థిరంగా తగ్గుతున్నాయి. నిన్న 100 గ్రాముల వెండి ధర 10800 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,08000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాములపై 10 రూపాయలు, కేజీపై 100 రూపాయలు తగ్గింది. ఈ రోజు 100 గ్రాముల వెండి ధర 10790 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ బంగారం ధర 1,07,900 దగ్గర ట్రేడ్ అవుతోంది.

## చిన్న వయసులోనే కోటి సంపాదన.. సీక్రెట్ చెప్పిన టెకీ..

**బెంగళూరు-నవభూమి:** కో అంటే.. కోటి.. కుంటుకుంటు వస్తుంది కొండమీది కోతి... డబ్బుకున్న శక్తిని వివరిస్తూ ఓ సినీ రచయిత ఇలా రాశాడు. మనిషి జీవితంలో వచ్చే 99 శాతం కష్టాలకు పరిష్కారం డబ్బుతోనే దొరుకుతుంది. డబ్బుంటేనే మనుషులకు విలువ ఉంటుంది. అలాంటి డబ్బు సంపాదన కోసం జనం నానా కష్టాలు పడుతుంటారు. ఎంత కష్టపడ్డా .. సంపాదించిన డబ్బులు నెల ఖర్చులకు కూడా సరిపోక అల్లాడిపోతుంటారు. మొత్తం జీవితకాలంలో కోటి రూపాయలు సంపాదించకుండా చనిపోయిన వారు ఎంతో మంది ఉన్నారు. కానీ, కొంతమంది మాత్రం తమ తెలివిని ఉపయోగించి చిన్న వయసులోనే కోట్లు సంపాదిస్తున్నారు.

తాజాగా, బెంగళూరుకు చెందిన ఓ టెకీ 30 ఏళ్లకే ఏకంగా కోటి రూపాయలు సంపాదించాడు. నెలకు 15 వేల జీతంతో ఉద్యోగజీవితాన్ని ప్రారంభించిన అతడు ఇప్పుడు కోటీశ్వరుడు అయ్యాడు. తాను ఎలా కోటీశ్వరుడు అయ్యాడో ఆ టెకీ వివరించాడు. తన విజయ రహస్యాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఆ వివరాల్లోకి వెళితే.. ఆ టెకీ( పేరు చెప్పలేదు) నిరుపేద కుటుంబంలో పుట్టాడు. తల్లిదండ్రుల నెల సంపాదన మొత్తం కలిపితే 13 వేల రూపాయలు ఉంటుంది. చాలీ చాలని సంపాదనతో కుటుంబం మొత్తం బాగా ఇబ్బంది పడేది.

## తగ్గిన టీవీఎస్ ఐక్యూబ్ ధర



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ టీవీఎస్ కీలక నిర్ణయం తీసుకున్నది. తన ఎలక్ట్రిక్ స్కూటర్ మాడల్ ఐక్యూబ్ ధరను భారీగా తగ్గించింది. బ్యాటరీ కెపాసిటీని పెంచడంతోపాటు ధరను రూ.26 వేల వరకు దించింది. ఐక్యూబ్, ఐక్యూబ్ ఎస్ మాడళ్ల ధరలను రూ.16 వేలు తగ్గించిన సంస్థ..ఐక్యూబ్ ఎస్‌టీ మాడళ్లను రూ.26 వేలకు తగ్గించింది.దీంతో ఐక్యూబ్ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.31 లక్షలకు దిగిరాగా, గరిష్ఠ ధర రూ.1.59 లక్షలకు తగ్గింది. ఈ ధరలు వెంటనే అమలులోకి రానున్నట్లు పేర్కొంది. అలాగే బ్యాటరీ కెపాసిటీని 3.4 కిలోవాట్ల నుంచి 3.5 కిలోవాట్లకు పెంచిన సంస్థ..మరో మాడల్‌ను 5.1 కిలోవాట్ల నుంచి 5.3 కిలోవాట్లకు పెంచింది. సింగిల్ చార్జింగ్‌తో ఐక్యూబ్ ఎస్ మాడల్ 145 కిలోమీటర్లు, ఐక్యూబ్ ఎస్‌టీ మాడల్ 212 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

## సెలెబి సెక్యూరిటీ క్లియరెన్స్ రద్దు.. భారత్ నిర్ణయంపై కోర్టు మెట్లెక్కిన తుర్కియే సంస్థ

**న్యూఢిల్లీ-నవభూమి:**ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలు సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత్ కఠిన చర్యలు చేపడుతున్నది. ఇందులో భాగంగా జాతీయ భద్రతా కారణాలను చూపుతూ దేశంలోని పలు విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందించే తుర్కియే సంస్థ సెలెబి ఏవియేషన్ సెక్యూరిటీ క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో కేంద్రం నిర్ణయంపై సెలెబి సంస్థ కోర్టుమెట్లెక్కింది. న్యూ ఢిల్లీ చర్యను ఢిల్లీ హైకోర్టులో చట్టపరంగా సవాల్ చేసింది. కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. అస్పష్టమైన జాతీయ భద్రతా సమస్యలను హేతుబద్ధంగా ఉదహరించారని తెలిపింది. భారత్ చర్య 3,791 ఉద్యోగులు, పెట్టుబడిదారుల విశ్వాసంపై ప్రభావం చూపుతుందని కంపెనీ వాదించింది. ఎలాంటి ముందస్తు హెచ్చరికలూ లేకుండా న్యూ ఢిల్లీ ఈ ఆదేశాలు జారీ చేసిందని పేర్కొంది. కేంద్రం నిర్ణయాన్ని పక్కన పెట్టాలని కోరింది.అంతకు ముందు ఈ వ్యవహారంపై స్పందించిన సెలెబి.. తమది తుర్కియేకి చెందిన సంస్థ కాదని స్పష్టం చేసింది. అంతేకాదు, ఆ దేశాధ్యక్షుడు ఎర్డోగాన్ కుటుంబంతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆయన కుమార్తె తమకు బాస్ కాదని వివరణ ఇచ్చింది. సెలెబి సంస్థను ఎర్డోగాన్ కుమార్తె సుమేయే నియంత్రిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని తెలిపింది.

అంతేకాదు తమ మాతృ సంస్థలో సుమేయే పేరుతో ఎవరికీ వాటాలు గానీ, యాజమాన్య హక్కులు గానీ లేవని స్పష్టం చేసింది. కంపెనీ యాజమాన్యం హక్కులన్నీ సెలెబియోగ్లు కుటుంబ సభ్యులైన కెన్ సెలెబియోగ్లు, కెనన్ సెలెబియోగ్లులకు మాత్రమే పరిమితం అని వెల్లడించింది. వీరికి ఎలాంటి రాజకీయ అనుబంధం లేదని తెలిపింది. తమ మాతృ సంస్థలో 65శాతం వాటాలు కెనడా, యూఎస్, యూకే, సింగపూర్, యూఏఈ, పశ్చిమ ఐరోపా దేశాలకు చెందిన సంస్థాగత మదుపరులవేనని కంపెనీ స్పష్టం చేసింది. ఈ మేరకు సెలెబి సంస్థ ఓ ప్రకటన విడుదల చేసింది.

## తుర్కియే బ్రాండ్స్ అమ్మకాలను
# నిలిపివేసిన మింత్ర, అజియో




**న్యూఢిల్లీ-నవభూమి:**ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. మద్దతు ఇవ్వడంతోపాటు డ్రోన్లు, ఆయుధాలను కూడా సరఫరా చేసింది. దీంతో తుర్కియేపై భారత ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం నెట్టింట 'బాయ్‌కాట్ తుర్కియే' ట్రెండ్ అవుతోంది. ఆ దేశ వస్తువులను భారత్‌లో నిషేధించాలన్న డిమాండ్లు వెల్లు వెత్తుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో దేశీయ వ్యాపారులు తుర్కియేతో వాణిజ్య సంబంధాలను తెంచుకునే దిశగా అడుగులు వేస్తున్నారు.

ఈ క్రమంలో ఇప్పటికే పలువురు వ్యాపారులు తుర్కియే యాపిల్స్, ఇతర వస్తువుల విక్రయాన్ని నిలిపివేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలోకి ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థలు మింత్ర అజియో వచ్చి చేరాయి. తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తుర్కియేకి చెందిన వస్త్ర బ్రాండ్లను తొలగించాయి. గత వారం నుంచి ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ప్రముఖ ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ మింత్రా తెలిపింది. రిలయన్స్‌కు చెందిన ఆన్‌లైన్ ఫ్యాషన్ పోర్టల్ అజియో కూడా తుర్కియేకి చెందిన ప్రముఖ వస్త్ర బ్రాండ్లయిన కోటాన్, ఎల్‌సీ వైకికి, మావి వంటి వాటి అమ్మకాలను తమ సైట్‌లో నిలిపివేసింది. అంతేకాకుండా, తుర్కియేలో తమ సంస్థ కార్యకలాపాలను కూడా మూసివేసినట్లు రిలయన్స్ అధికారి ఒకరిని ఊటంకిస్తూ వరుస కథనాలు వస్తున్నాయి.

# రూ.100కే రూ.299 విలువైన ప్రయోజనాలు




**న్యూఢిల్లీ-నవభూమి:**భారతదేశంలో ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ జియో మరో అద్భుతమైన ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్ ద్వారా రూ. 299 విలువైన ప్రయోజనాలు కేవలం రూ. 100కే లభిస్తుండటం విశేషం. మొబైల్ లేదా టీవీలో స్ట్రీమింగ్ కంటెంట్‌ను ఆస్వాదించే వినియోగదారుల కోసం ఇది బెస్ట్ ఛాయిస్ అని చెప్పవచ్చు. గతంలో జియో సినిమా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను పొందడానికి కనీసం రూ. 299 ప్లాన్ అవసరం. ఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారా వినియోగదారులు మొబైల్, టీవీ రెండింటిలోనూ సినిమాలు, వెబ్ సిరీస్‌లు, లైవ్ స్పోర్ట్స్‌ను ఆస్వాదించవచ్చు.

**90 రోజుల వరకు**

కానీ ఇప్పుడు, జియో ఈ ప్రీమియం సేవను రూ. 100 ప్లాన్‌కు తగ్గించింది. ఈ సబ్‌స్క్రిప్షన్ 90 రోజుల వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ క్రమంలో మొత్తం 5జీబీ డేటా లభిస్తుంది. దీంతో వినియోగదారులు ఎటువంటి అదనపు ఖర్చు లేకుండా రెండు ప్లాట్‌ఫారమ్‌లలోనూ కంటెంట్‌ను వీక్షించవచ్చు. జియో సినిమా ప్రీమియం ద్వారా హాలీవుడ్, బాలీవుడ్, రీజనల్ సినిమాలు, ఒరిజినల్ సిరీస్‌లు, క్రీడా ఈవెంట్‌ల వంటి కంటెంట్‌ను ఆస్వాదించ వచ్చు. ఈ ఆఫర్ ద్వారా, జియో వినియోగ దారులు ఇష్టమైన షోలను ఎక్కడైనా, ఎప్పుడైనా వీక్షించవచ్చు.

**ముఖ్యమైన షరతులు**

రూ. 100 ప్లాన్ అనేక ప్రయోజనాలను అందిస్తున్నప్పటికీ, వినియోగదారులు కొన్ని ముఖ్యమైన షరతులను గమనించాలి

యాక్టివ్ బేస్ ప్లాన్ అవసరం: ఈ ఆఫర్‌ను ఉపయోగించడానికి, మీ జియో నంబర్‌పై ఒక యాక్టివ్ బేస్ ప్లాన్ ఉండాలి. ఈ రూ. 100 ప్లాన్ స్వతంత్రంగా మీ సిమ్‌ను యాక్టివ్‌గా ఉంచదు.

బూస్టర్/సెకండరీ ప్లాన్: ఈ ప్లాన్ ప్రధానంగా యాక్సెస్, పరిమిత డేటా కోసం రూపొందించబడింది. కాబట్టి ఇది స్టాండ్ ఎలోన్ ప్లాన్ కాదు

ఈ షరతులు ప్లాన్ వినియోగాన్ని కొంతవరకు పరిమితం చేసినప్పటికీ, ఇప్పటికే యాక్టివ్ బేస్ ప్లాన్ ఉన్న వినియోగదారులకు ఇది మంచి ఛాన్స్ అని చెప్పవచ్చు

**స్ట్రీమింగ్ ప్రియులకు మంచి ఛాయిస్**

మీరు జియో వినియోగదారు అయి, వెబ్ సిరీస్‌లను వాచ్ చేయడం లేదా లేటెస్ట్ సినిమాలను చూడటం ఇష్టపడితే ఈ రూ. 100 ప్లాన్ మీకు ఒక అద్భుతమైన డీల్ అని చెప్పవచ్చు. ఎందుకంటే 90 రోజుల జియోసినిమా ప్రీమియం సబ్‌స్క్రిప్షన్, ఇంకా 5+ డేటాతో ఈ ప్లాన్ తక్కువ ధరల్లో లభించడం విశేషం.

## పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన
# వొడాఫోన్ ఐడియా




**న్యూఢిల్లీ-నవభూమి:** టెలికాం సంస్థ వొడాఫోన్ ఐడియా కథ కంచికి చేరే సూచనలు కనిపిస్తున్నాయి. పీకల్లోతు అప్పులు, నష్టాల్లో ఉన్న తమను ఆదుకోవాలని మరోసారి ప్రభుత్వాన్ని కోరింది. ప్రస్తుతం తమ వద్ద ఉన్న నిధులతో మహా అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి వరకు నెట్టుకురాగలమని స్పష్టం చేసింది. కొత్త రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆదుకోకపోతే 2026 మార్చి తర్వాత దుకాణం నడపడం మా వల్ల కాదని కంపెనీ సీఈఓ అక్షయ ముంద్రా గత నెల 17న కేంద్ర టెలికాం శాఖ (డాట్) కార్యదర్శికి ఒక లేఖ రాశారు. వచ్చే ఏడాది మార్చిలోగా ప్రభుత్వ సాయం అందకపోతే దివాలా కోసం ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించడం తప్ప మరో మార్గం లేదని కూడా ఆయన ఆ లేఖలో తేల్చి చెప్పారు.

బ్యాంకుల నుంచి కొత్త అప్పులు పుట్టకపోతే నెట్‌వర్క్ విస్తరణ, ఆధునీకరణకు చిల్లిగవ్వ కూడా ఖర్చు చేయలేమని వొడాఫోన్ ఐడియా సీఈఓ తన లేఖలో డాట్‌కు తేల్చి చెప్పారు. అదే జరిగితే గత ఏడాది కాలంగా చేసిన పెట్టుబడి ఖర్చులూ బూడిదలో పోసిన పన్నీరుగా మారతాయని హెచ్చరించారు. అప్పుడు కంపెనీ ఆస్తుల విలువ పడిపోతుందని స్పష్టం చేశారు. కంపెనీ ఈక్విటీలో ఇప్పటికే ప్రభుత్వానికి 49 శాతం వాటా ఉంది. ఏజీఆర్, స్పెక్ట్రమ్ బకాయిల్లో కొంత మొత్తాన్ని ఈక్విటీగా మార్చడం ద్వారా ప్రభుత్వం ఈ వాటా తీసుకుంది. అయినా కంపెనీ ప్రభుత్వానికి ఇంకా రూ.1.18 లక్షల కోట్ల వరకు బకాయిలు చెల్లించాలి. సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు నేపథ్యంలో ఏజీఆర్ బకాయిలపై ప్రభుత్వం ఇంకా వెసులుబాటు కల్పించే స్థితిలో లేదు. దీంతో వొడాఫోన్ ఐడియా ఎన్‌సీఎల్‌టీకి వెళితే కంపెనీ మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఆ స్థితి నుంచి తప్పించుకోవాలంటే ఏదో ఒక కంపెనీ ముందుకు వచ్చి వొడాఫోన్ ఐడియా ఆస్తులను కొనుగోలు చేయాలి. ఇందుకు ఏ కంపెనీ ముందుకు వస్తుందన్నది ప్రస్తుతం పెద్ద ప్రశ్న. మరోవైపు అదానీ గ్రూప్ రంగ ప్రవేశం చేసి వొడాఫోన్ ఐడియాను దక్కించుకునే అవకాశం ఉందనే వార్తలు గుప్పుమంటున్నాయి.

**రూ.1.95 లక్షల కోట్ల బకాయిలు**

వొడాఫోన్ ఐడియా ఇప్పటికే ప్రభుత్వానికి ఏజీఆర్, స్పెక్ట్రమ్ బకాయిల రూపంలో రూ.1.95 లక్షల కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇందులో పెనాల్టీలు, ఆ జరిమానాలపై వడ్డీల రూపంలో చెల్లించాల్సిన రూ.30,000 కోట్లను చెల్లింపుల నుంచి మినహాయింపు ఇచ్చేలా ప్రభుత్వాన్ని ఆదేశించేలా గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్ ఈ నెల 19న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణకు రానుంది. ఈ పిటిషన్ దాఖలు చేసిన మరుసటి రోజే ఈ లేఖ బయటికి రావడం విశేషం.

## భారత్‌కు వొడాఫోన్ గుడ్‌బై!

**న్యూఢిల్లీ-నవభూమి:** టెలికాం సేవల సంస్థ వొడాఫోన్ ఐడియా..భారత్‌కు గుడ్‌బై చెప్పేయోచనలో ఉన్నట్లు తెలుస్తున్నది. ఏజీఆర్‌పై ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే వచ్చే ఏడాది నుంచి టెలికం సేవలు అందించలేమని స్పష్టంచేసింది. బ్యాంకుల వద్ద రుణాలు తీసుకోవడం కష్టతరమవుతున్నదని, వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని ఏజీఆర్ బకాయిలపై స్పష్టతనివ్వాలని, లేకపోతే టెలికం సేవలను పూర్తిగా నిలిపివేయనున్నట్టు వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సీఈవో అక్షయ ముంద్రా డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం కార్యదర్శికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# కెనడా సంస్థతో ప్యూర్ జట్టు..




**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణకు చెందిన బ్యాటరీ టెక్నాలజీ, పవర్ ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రముఖమైన ప్యూర్ సంస్థ, కెనడాకు చెందిన ఛార్జ్ పవర్ ఇంక్‌తో ఒక ముఖ్యమైన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ప్యూర్ తన ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తులను అమెరికా, కెనడా మార్కెట్లలోకి విడుదల చేయనుంది. ప్యూర్ తన 'ప్యూర్ పవర్' శ్రేణి ఉత్పత్తులను ఇకపై అమెరికా, కెనడా దేశాలకు ఎగుమతి చేయనుంది. అమెరికా మార్కెట్‌లో ప్రధానంగా గ్రిడ్ స్థాయి ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరించనుండగా, కెనడాలో కమర్షియల్, ఇండస్ట్రియల్ గ్రిడ్ స్థాయి అప్లికేషన్‌లపై ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ సహకారంతో ప్యూర్ అధునాతన ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్‌లు కెనడా, అమెరికాలోని వినియోగదారులకు అందుబాటులోకి రానున్నాయి. రెండు సంస్థలు కలిసి తమ బ్రాండ్‌లను ప్రోత్సహించనున్నాయి. ప్యూర్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నిశాంత్ దొంగరి మాట్లాడుతూ... ప్యూర్ పవర్ అనేది ఎనిమిది సంవత్సరాల నిరంతర కృషి ఫలితమన్నారు.

ఇప్పటికే గృహ, వాణిజ్య, భారీ పరిశ్రమల్లో అనేక ఉత్పత్తులు విజయవంతంగా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. బ్యాటరీ టెక్నాలజీ, పవర్ ఎలక్ట్రానిక్స్‌లో తమకున్న లోతైన అనుభవం, బలమైన ఉత్పత్తి సామర్థ్యాలతో తమ వినూత్నమైన, మన్నికైన, నమ్మకమైన ఎనర్జీ స్టోరేజ్ ఉత్పత్తులు అమెరికా, కెనడా మార్కెట్లలో విస్తృతమైన ఆదరణ పొందుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నార్త్ అమెరికాలో 4 గిగావాట్లకు పైగా ప్రాజెక్టులను పూర్తి చేసిన అనుభవం, ఈపీసీ, మార్కెటింగ్, సేల్స్‌లో బలమైన నైపుణ్యం కలిగిన ఛార్జ్ పవర్‌తో భాగస్వామ్యం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇరు సంస్థల బలాలు, సామర్థ్యాలను ఉపయోగించి రాబోయే నెలల్లో ఈ మార్కెట్లలో గణనీయమైన ప్రభావాన్ని చూపుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ మార్కెట్లు తమ ప్రపంచ విస్తరణ వ్యూహంలో కీలకమైన భాగమని ఆయన పేర్కొన్నారు.

**పాలసీదారులకు బోనస్..**

బజాజ్ అలయన్జ్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ పాలసీదారులకు ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రికార్డు స్థాయిలో రూ. 1,833 కోట్ల బోనస్‌ను అందించనుంది. ఇది సంస్థ చరిత్రలోనే అత్యధిక బోనస్. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ప్రకటించిన రూ. 1,383 కోట్లతో పోలిస్తే ఈసారి 32 శాతం ఎక్కువ బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ నిర్ణయం వల్ల దాదాపు 11.71 లక్షల మంది పాలసీదారులు లబ్ధి పొందనున్నారు.

## నగ్నంగా షాపులోకి చొరబడి.. రూ.25 లక్షల విలువైన మొబైల్ ఫోన్లు చోరీ



**బెంగళూరు-నవభూమి:** ఒక వ్యక్తి నగ్నంగా మొబైల్ షాపులోకి చొరబడ్డాడు. ముఖానికి మాస్క్ ధరించిన అతడు రూ.25 లక్షలకుపైగా విలువైన మొబైల్ ఫోన్స్ చోరీ చేశాడు. ఆ షాపులోని సీసీటీవీలో ఇది రికార్డ్ అయ్యింది. దర్యాప్తు చేసిన పోలీసులు ఆ దొంగను అరెస్ట్ చేశారు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. మే 9న తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో బొమ్మనహళ్లి ప్రాంతంలోని మొబైల్ షాపులోకి ఒక దొంగ ప్రవేశించాడు. ఒంటిపై ఎలాంటి దుస్తులు లేకుండా నగ్నంగా ఉన్నాడు. ముఖానికి మాస్క్ ధరించాడు. చేతిలోని టార్చ్‌లైట్ వెలుతురులో ఆ షాపులో చోరీకి పాల్పడ్డాడు. సుమారు రూ.25 లక్షలకుపైగా విలువైన ఖరీదైన మొబైల్స్ ఫోన్స్ దొంగిలించి అక్కడి నుంచి పారిపోయాడు.

కాగా, మొబైల్ షాపులో చోరీ జరిగినట్లు తెలిసి షాపు యజమాని దినేష్ షాక్ అయ్యాడు. సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించాడు. పూర్తి నగ్నంగా ఉన్న వ్యక్తి ఈ చోరీకి పాల్పడినట్లు గమనించాడు. పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేసిన పోలీసులు చివరకు ఆ దొంగను అరెస్ట్ చేశారు. అయితే అతడు నగ్నంగా ఎందుకు చోరీకి పాల్పడ్డాడో అన్నది ఇంకా నిర్ధారణ కాలేదు.మరోవైపు తన డ్రెస్ వల్ల గుర్తించకుండా ఉండేందుకే అతడు నగ్నంగా మొబైల్ షాప్‌లోకి చొరబడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. ప్రియురాలికి ఖరీదైన బహుమతుల కోసం నిందితుడు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. మొబైల్ ఫోన్లను అతడి నుంచి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కాగా, సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## నీట్-2025 ఫలితాలపై మద్రాస్ హైకోర్టు స్టే..



**చెన్నై-నవభూమి:** మద్రాస్ హైకోర్టు 2025 పరీక్షా ఫలితంపై మధ్యంతర స్టే విధించింది. తదుపరి విచారణ జరిగే వరకు ఫలితాలను విడుదల చేయవద్దని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ఆదేశిస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. చెన్నైలోని అవడి పరీక్షా కేంద్రంలో విద్యుత్తు అంతరాయం కారణంగా రాయడంలో ఇబ్బంది ఎదురైందని విద్యార్థులు ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై ధర్మాసం స్పందిస్తూ ఈ ఉత్తర్వులు ఇచ్చింది.తమ పరీక్షా కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన తర్వాత ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో వెలుతురు లేకపోయినా పరీక్ష రాయాల్సి వచ్చిందని 13 మంది విద్యార్థులు మద్రాస్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం నీట్ ఫలితాల విడుదలపై కీలక నిర్ణయం తీసుకుంది. ఫలితాలు ఇప్పుడే వెల్లడి చేయొద్దని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని ఆదేశిస్తూ జూన్ 2వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేసింది. కాగా, మధ్యప్రదేశ్ హైకోర్టు ఇండోర్ బెంచ్ కూడా నీట్ యుజి 2025 ఫలితాల ప్రకటనపై తాత్కాలిక స్టే విధించింది. ఈ అంశంపై నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ), కేంద్ర ప్రభుత్వం, మధ్యప్రదేశ్ వెస్ట్ జోన్ విద్యుత్ పంపిణీ కంపెనీకి నోటీసు జారీ చేసింది.

గతంలో కూడా పేపర్ లీక్‌లు, ఇతర అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఈ వివాదం. దీంతో నీట్ పరీక్ష విశ్వసనీయతపై ప్రశ్నలను లేవనెత్తుతున్నారు చాలామంది. ఇలాంటి సంఘటనలు వైద్య ప్రవేశ పరీక్ష ప్రక్రియపై విద్యార్థుల విశ్వాసాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. అందరి కళ్ళు కోర్టు తుది నిర్ణయంపైనే ఉన్నాయి.


కాగా, మే 4న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దేశవ్యాప్తంగా వివిధ పరీక్షా కేంద్రాలలో 2025 పరీక్షను నిర్వహించింది. 23 లక్షల మంది అప్లై చేసుకోగా.. 20.8 లక్షల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. కాగా, తదుపరి ఫలితాల విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

## దివీస్ లాభంలో 23శాతం వృద్ధి


**హైదరాబాద్-నవభూమి:**దివీస్ లేబొరేటరీస్.. గడచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన చివరి త్రైమాసికం (క్యూ4)లో రూ.2,671 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.662 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే లాభం 23 శాతం, ఆదాయం 12 శాతం వృద్ధి చెందింది. సమీక్షా త్రైమాసికంలో ఫారెక్స్ లాభాలు రూ.10 కోట్లుగా ఉన్నట్లు దివీస్ పేర్కొంది. మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను కంపెనీ రూ.9,712 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.2,191 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ఈ కాలంలో ఫారెక్స్ లాభాలు రూ.30 కోట్ల నుంచి రూ.48 కోట్లకు పెరిగాయని తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.30 (1,500 శాతం) డివిడెండ్‌ను కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.

## జెన్ టెక్నాలజీస్ ఆదాయం రూ 350 కోట్లు

గడచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన చివరి త్రైమాసికంలో జెన్ టెక్నాలజీస్ రూ.113.74 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో లాభం రూ.37.58 కోట్లుగా ఉంది. సమీక్షా త్రైమాసికంలో మొత్తం ఆదాయం కూడా రూ.144.04 కోట్ల నుంచి రూ.349.74 కోట్లకు పెరిగింది. మార్చితో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1,032.02 కోట్ల మొత్తం ఆదాయంపై రూ.299.33 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. రూ.1 ముఖ విలువ కలిగిన ప్రతి షేరుకు రూ.2 (200 శాతం) తుది డివిడెండ్‌ను కంపెనీ డైరెక్టర్ల బోర్డు సిఫారసు చేసింది.




# భారత్-పాకిస్థాన్ దేశాలు మళ్లీ శాంతి చర్చలు జరుపాలి : రష్యా




**మాస్కో-నవభూమి:** భారత్-పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలపై ఆ రెండు దేశాలు పరస్పర చర్చలు జరుపాలని ఇప్పటికే అమెరికా , చైనా భారత్‌కు సూచించాయి. తాజాగా రష్యా కూడా ఆ జాబితాలో చేరింది. 'ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలపై భారత్, పాకిస్థాన్ ప్రత్యక్ష శాంతి ఒప్పంద చర్చలు జరపాలని ఆశిస్తున్నాం. ఈ విషయంలో ఇరుదేశాలు పరస్పర విశ్వాసంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాం' అని రష్యన్ ఫెడరేషన్ విదేశాంగ శాఖ ప్రతినిధి మరియా జఖరోవా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా స్పందిస్తూ.. భారత్, పాక్‌ల మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని స్వాగతించింది. రెండు దేశాల మధ్య సంఘర్షణ నివారణకు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ప్రకటించింది. రెండు దేశాలు శాంతి మార్గాన్ని ఎంచుకోవడాన్ని అభినందిస్తున్నామని వ్యాఖ్యానించింది. భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు చెలరేగినప్పుడు తమ మద్దతు పాక్‌కే అని తెగేసి చెప్పిన చైనా.. ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణను మాత్రం సమర్థిస్తున్నట్లు పేర్కొంది. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించింది. ఇదిలావుంటే భారత్‌తో చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. అయితే కశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పేర్కొంది.

## విమానంలో దొంగతనం.. చైనా జాతీయుడి అరెస్ట్



**న్యూఢిల్లీ-నవభూమి:** విమానం గాలిలో ఉండగా దొంగతనం జరిగింది. తమ డెబిట్, క్రెడిట్ కారులు చోరీ అయ్యాయని పలువురు ప్రయాణికులు ఫిర్యాదు చేశారు. చైనా జాతీయుడు కూర్చొన్న సీటు కింద ఒక క్రెడిట్ కార్డును విమాన సిబ్బంది గుర్తించారు. చైనా వ్యక్తులు ప్రయాణికుల బ్యాగులను ఓపెన్ చేయడాన్ని ఒకరు రికార్డ్ చేశారు. మే 14న హాంకాంగ్ నుంచి ఢిల్లీకి ప్రయాణించిన ఎయిర్ ఇండియా విమానంలో ఈ సంఘటన జరిగింది.కాగా, ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ కాగానే చైనా జాతీయుడైన 30 ఏళ్ల బెన్హై పాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ విమానంలో ప్రయాణించిన మరో ముగ్గురు చైనా జాతీయులను కూడా అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. వారి మొబైల్ ఫోన్లు, పర్సులు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఫోరెన్సిక్ పరీక్ష కోసం వాటిని పంపారు.మరోవైపు దూర ప్రయాణ విమానాల్లో చోరీలకు పాల్పడే గ్లోబల్ సిండికేట్ ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి విమాన చోరీలతో వారికి ప్రమేయం ఉన్నదా అన్నది ఆరా తీస్తున్నారు. అంతర్జాతీయ సమన్వయంతో దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

## మోకాళ్లపై కూర్చుని ఇటలీ ప్రధానికి నమస్తే చెప్పిన అల్బేనియా ప్రధాని..



**న్యూఢిల్లీ-నవభూమి:** అల్బేనియా ప్రధాని ఎది రామా ఓ స్టంట్ క్రియేట్ చేశారు. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీకి రెడ్ కార్పెట్‌పై స్వాగతం పలుకుతున్న సమయంలో.. మోకాళ్లపై కూర్చుని మెలోనీకి ఇండియన్ స్టయిల్‌లో నమస్తే చెప్పారు. అల్బేనియాలోని తిరనాలో జరుగుతున్న యురోపియన్ దేశాల సమావేశంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. రెడ్ కార్పెట్‌పై నడిచి వస్తున్న మెలోనీ.. అల్బేనియా ప్రధాని స్టంట్ చూసి స్టన్ అయ్యారు. ఆమె తన నవ్వును ఆపుకోలేకపోయారు. లైట్‌గా వర్షం చినుకులు కురుస్తున్న వేళ.. చేతిలో గొడుగుతో వచ్చిన ప్రధాని రామా.. అకస్మాత్తుగా గొడుగును పక్కన పడేసి.. మోకాళ్లపై కూర్చుని.. రెండు చేతులు జోడించి.. మెలోనీకి నమస్తే చెప్పారు. ఆ ఘటనకు చెందిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతున్నది.

## వీసా గడువు దాటితే తిరిగి వెళ్లిపోండి.. భారతీయులకు అమెరికా ఎంబసీ వార్నింగ్

**వాషింగ్టన్‌డిసి-నవభూమిబ్యూరో:** వీసా గడువు ముగిసినా అమెరికాలో ఉంటున్న భారతీయులను ఉద్దేశించి భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం కీలక అడ్వైజరీ జారీచేసింది. ఈ అంశంలో ఉల్లంఘనలకు పాల్పడితే ఎదుర్కోవాల్సిన తీవ్ర పరిణామాలను స్పష్టంగా వెల్లడించింది. వీసా రూల్స్‌ను ఉల్లంఘిస్తే బహిష్కరణ ముప్పు తప్పదని, అదేవిధంగా భవిష్యత్తులో అమెరికాకు ప్రయాణంపై శాశ్వత నిషేధం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టింది. టూరిస్ట్, స్టూడెంట్స్, వర్క్ పర్మిట్స్ సహా వివిధ వీసాలపై అమెరికాలో నివసిస్తున్న భారతీయులను ఉద్దేశించి అమెరికా ఎంబసీ ఈ హెచ్చరిక చేసింది. అమెరికా ప్రయాణంపై నిషేధం పడితే భవిష్యత్తులో అక్కడ చదువు, వృత్తి, వ్యక్తిగత అవకాశాలపై గణనీయమైన ప్రభావం పడనుంది. నిర్దేశిత గడువు ముగిసినా అనుకోని పరిస్థితుల కారణంగా దేశాన్ని వీడటంలో ఇబ్బందులు ఏర్పడితే.. చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోకుండా ఉండేందుకు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్‌ను సంప్రదించాలని ఎంబసీ అధికారులు సూచించారు. ఇదిలావుంటే అమెరికాలో గడువుకు మించి ఉంటున్నవారు తక్షణమే దేశాన్ని విడిచి వెళ్లిపోవాలని అక్కడి హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ విభాగం గతంలోనే హెచ్చరికలు చేసింది. 'అమెరికాలో 30 రోజులకపైగా నిబంధనలకు మించి నివసిస్తున్నవారు కచ్చితంగా ఫెడరల్ గవర్నమెంట్ వద్ద రిజిస్టర్ చేయించుకోవాలి. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే నేరం కింద పరిగణించి అపరాధ రుసుం, జైలు శిక్షలు విధిస్తారు. అందుకే ఇప్పుడే సొంతంగా వెళ్లిపోండి' అని హెచ్చరించింది.

## ప్రపంచంలోనే తొలి ఏఐ ఆసుపత్రి... సౌదీలో ప్రారంభం

**తూర్పు ప్రావిన్స్ అల్-అహ్సా-నవభూమి:** వైద్య రంగంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. మనుషులకు బదులుగా యంత్రాలే రోగ నిర్ధారణ చేసి, చికిత్స అందించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సౌదీ అరేబియాలో జరుగుతున్న ఓ ప్రయోగం నిరూపిస్తోంది. ప్రపంచంలోనే తొలిసారిగా, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ – ఏఐ) ఆధారంగా రోగులకు వైద్య సేవలు అందించే క్లినిక్ సౌదీ అరేబియాలో ప్రారంభమైంది. ఈ వినూత్న ప్రయత్నం వైద్య చరిత్రలోనే ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.

సౌదీ అరేబియాలోని తూర్పు ప్రావిన్స్ అల్-అహ్సాలో గత నెలలో ఈ ఏఐ క్లినిక్ ప్రయోగాత్మకంగా ప్రారంభమైంది. చైనాకు చెందిన వైద్య సాంకేతిక సంస్థ సిన్యి ఏఐ, సౌదీ అరేబియాకు చెందిన అల్మూసా హెల్త్ గ్రూప్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. 'లీడర్స్' మ్యాగజైన్ ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ క్లినిక్‌లో రోగులు తమ సమస్యలను ముందుగా ఏఐ డాక్టర్‌కు వివరిస్తారు. ఆ తర్వాత అవసరమైతే మానవ వైద్యులు రంగంలోకి దిగుతారు.

**ఏఐ క్లినిక్ ఎలా పనిచేస్తుంది?**

ఈ క్లినిక్‌కు వచ్చిన రోగులు ముందుగా 'డాక్టర్ హువా' అనే ఏఐ డాక్టర్‌తో మాట్లాడతారు. ఇందుకోసం వారికి ఒక టాబ్లెట్ కంప్యూటర్ ఇస్తారు. రోగులు తమకున్న ఆరోగ్య సమస్యలు, లక్షణాలను టాబ్లెట్ ద్వారా ఏఐ డాక్టర్‌కు వివరిస్తారు. అచ్చం నిజమైన డాక్టర్ లాగే, ఈ ఏఐ డాక్టర్ కూడా రోగులను మరిన్ని ప్రశ్నలు అడుగుతుంది. మానవ సహాయకుల సాయంతో రోగి శరీర ఉష్ణోగ్రత, ఇతర డేటా, చిత్రాలను సేకరించి విశ్లేషిస్తుంది. ఈ సంప్రదింపుల ప్రక్రియ పూర్తయిన తర్వాత, 'డాక్టర్ హువా' ఒక చికిత్సా ప్రణాళికను సిద్ధం చేస్తుంది. అయితే, ఈ ప్రణాళికను మానవ వైద్యుడు క్షుణ్ణంగా సమీక్షించి, ఆమోదముద్ర వేసిన తర్వాతే రోగికి చికిత్స ప్రారంభిస్తారు. ఒకవేళ ఏఐ గుర్తించలేని అత్యవసర పరిస్థితులు తలెత్తితే, మానవ వైద్యులు అందుబాటులో ఉండి సేవలందిస్తారు. అంటే, ఏఐ డాక్టర్లు ప్రాథమికంగా రోగ నిర్ధారణ, చికిత్సా సూచనలు చేసినప్పటికీ, తుది నిర్ణయం మానవ వైద్యులదే. వారిని 'భద్రతా పర్యవేక్షకులు'గా (సేఫ్టీ గేట్‌కీపర్స్) సిన్యి ఏఐ సంస్థ అభివర్ణించింది. షాంఘై కేంద్రంగా పనిచేస్తున్న సిన్యి ఏఐ సంస్థ ఒక ప్రకటనలో, "ఏఐ క్లినిక్ అనేది ఒక వినూత్న వైద్య సేవల వ్యవస్థ. ఇక్కడ ఏఐ డాక్టర్లు రోగిని ప్రశ్నించడం దగ్గర నుంచి మందులు సూచించడం వరకు పూర్తి వైద్య కార్యకలాపాలను స్వతంత్రంగా నిర్వహిస్తారు.

# ఒక్కరోజులోనే 115 మంది మృతి

■ 53 వేలు దాటిన గాజా మృతుల సంఖ్య



**గాజా-నవభూమి:** గాజాలో ఇజ్రాయెల్ మారణహోమాన్ని సృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. గత మూడు రోజులుగా వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో శుక్రవారం ఒక్కరోజే ఐడీఎఫ్ జరిపిన దాడుల్లో ఏకంగా 115 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు.

గాజా శివార్లలోని దేర్ అల్ బలాహ్, ఖాన్ యూనిస్ నగరంతో సహా గాజావ్యాప్తంగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకు ఇజ్రాయెల్ సేనలు బాంబుల వర్షం కురుస్తూనే ఉన్నారు. ఈ దాడుల్లో 115 మంది ప్రాణాలు కోల్పోగా.. వందలాది మంది గాయపడినట్లు గాజా ఆరోగ్య శాఖ ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్ మినహా గల్ఫ్ దేశాలలో జరిపిన పర్యటన ముగిసిన నేపథ్యంలో గాజాపై ఇజ్రాయెల్ దాడులు జరిగాయి. గాజా స్ట్రిప్ సరిహద్దులపై ఇజ్రాయెల్ దిగ్బంధం మూడు నెలలుగా సాగుతోంది.

ఇక దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై బుధ-గురువారాల మధ్య రాత్రి ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో 54 మంది మరణించారు. మృతుల్లో ఓ పాత్రికేయుని కుటుంబ సభ్యుల్లో 11 మంది కూడా ఉన్నారు. అంతకు ముందు మంగళవారం రాత్రి బుధవారం తెల్లవారుజామున మధ్య జరిగిన దాడుల్లో 22 మంది చిన్నారులు సహా మొత్తం 70 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫలితంగా గత మూడు రోజుల వ్యవధిలోనే ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో గాజాలో 180 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం మరో 115 మంది మరణించారు. తాజా మరణాలతో కలిపితే గాజా పోరు మొదలైనప్పటి నుంచి ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియుల సంఖ్య 53 వేలు దాటినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. లక్షలాది మంది గాయపడ్డారు.




## ఉక్రెయిన్ బస్సుపై దాడి.. 9 మంది మృతి

**కీవ్-నవభూమి:** రష్యా డ్రోన్ దాడిలో 9 మంది సాధారణ పౌరులు మృతిచెందారు. ఉక్రెయిన్‌కు చెందిన మిని బస్సుపై ఈ అటాక్ జరిగింది. రష్యా బోర్డర్‌కు సమీపంలో ఉన్న బిలోపిలియా అనే పట్టణం వద్ద బస్సుపై దాడి చేశారు. ఈ ప్రమాదంలో ఏడు మంది గాయపడ్డారు. మరోవైపు దాదాపు మూడేళ్ల తర్వాత రష్యా, ఉక్రెయిన్ దేశాలు నేరుగా శాంతి చర్చల్లో పాల్గొంటున్నాయి. యుద్ధ ఖైదీల అప్పగింతపై ఆ భేటీలో ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. కావాలనే సాధారణ ప్రజల్ని చంపుతున్నట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. రష్యాకు చెందిన లాన్సెట్ డ్రోన్.. బస్సుపై దాడి చేసినట్లు ప్రాథమిక విచారణ ద్వారా వెల్లడైంది. ఈ దాడి అమానవీయమని ఆయన అన్నారు. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం వెయ్యి మంది ఖైదీలను అప్పగించుకోనున్నట్లు తెలుస్తోంది. ఎప్పుడైనా తమ మధ్య కాల్పుల విరమణ జరగవచ్చు అన్నారు. ఈ ఆఫర్‌ను ఉక్రెయిన్ ఎప్పటి నుంచో ప్రకటిస్తోందన్నారు.

# సల్మాన్ రష్దీపై కత్తితో దాడి

## నిందితుడికి 25 ఏళ్ల జైలు



**న్యూయార్క్-నవభూమిబ్యూరో:** సర్ సల్మాన్ రష్దీ పై కత్తితో దాడి చేసిన నిందితుడికి 25 ఏళ్ల జైలు శిక్ష విధించారు. 2022లో న్యూయార్క్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో.. రష్దీ లెక్చర్ ఇస్తున్న సమయంలో దుండగుడు 27 ఏళ్ల హదీ మాతర్ కత్తితో దాడి చేశాడు. విచక్షణారహితంగా రష్దీని పొడిచాడు. తల, మెడ భాగంతో కత్తిపోట్లు దిగాయి. రష్దీ కంట్లోకి కూడా ఓ కత్తి పోటు దిగింది. దీంతో ఆయన ఆ కంటి చూపును కోల్పోయారు. ఆ హత్యాయత్నానికి చెందిన దర్యాప్తును ఫిబ్రవరిలో పూర్తి చేశారు. వెస్టన్ న్యూయార్క్ కోర్టురూమ్‌లో నిందితుడికి జైలుశిక్షను ఖరారు చేశారు.

కత్తితో దాడి చేసిన ఘటనలో రష్దీ కాలేయం కూడా డ్యామేజ్ అయ్యింది. ఓ చేతికి నరం డ్యామేజ్ కావడంతో పక్షవాతం కూడా వచ్చింది. 35 ఏళ్ల క్రితం సల్మాన్ రష్దీ రాసిన ద సటానిక్ వర్సెస్ నవల వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ నవలలో మహమ్మద్ ప్రవక్తపై అతను వ్యాఖ్యలు చేశారు. దీంతో రష్దీని టార్గెట్ చేశారు. రష్దీ కపట మోసకారి అని నిందితుడు కోర్టులో పేర్కొన్నాడు.

### పాక్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలి.. ఐరాసలో సవరణ చేయాలి: కపిల్ సిబల్

**న్యూఢిల్లీ-నవభూమి:** ఐక్యరాజ్యసమితి (ఐరాస) వేదికగా పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా ప్రకటించాలని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ శనివారం డిమాండ్ చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఒక కర్మాగారంగా మారిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సిబల్ మాట్లాడుతూ, చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (యూఏపీఏ)లో సవరణలు చేయాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు.

# ఆప్‌కు 13 మంది రెబల్ కౌన్సిలర్లు రాజీనామా

● 'ఇంద్రప్రస్థ వికాస్' పేరుతో కొత్తపార్టీ స్థాపన



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవలే జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఆ షాక్ నుంచి తేరుకోకముందే ఆ పార్టీకి ఇప్పుడు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన దాదాపు 13 మంది ఢిల్లీ కౌన్సిలర్లు ఆప్‌కు రాజీనామా చేశారు. ఇందులో రెబల్ కౌన్సిలర్లు ముఖేష్ గోయల్ కూడా ఉన్నారు.

ఆయన నాయకత్వంలో వీరంతా థర్డ్ ఫ్రంట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తమ పార్టీ పేరును కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. 'ఇంద్రప్రస్థ వికాస్' పేరుతో పార్టీని ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గోయెల్ ఆదర్శ్ నగర్ నియోజకవర్గం నుంచి ఆప్ టికెట్‌పై పోటీ చేసి ఓటమి చవిచూశారు.

ఇక రాజీనామా చేసిన రెబల్ కౌన్సిలర్లలో.. ముఖేష్ గోయల్, హేమంచంద్ గోయల్, దినేష్ భరద్వాజ్, హిమానీ జైన్, ఉషా శర్మ, సాహిబ్ కుమార్, రాఖీ కుమార్, అశోక్ పాండే, రాజేష్ కుమార్, అనిల్ రాణా, దేవేంద్ర కుమార్, హిమానీ జైన్ ఉన్నారు. గత మున్సిపల్ ఎన్నికలకు ముందు వీరంతా కాంగ్రెస్‌ను వీడి ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఇక 25 ఏళ్లుగా మున్సి పల్ కౌన్సిలర్‌గా పనిచేసిన గోయెల్..

2021లో కాంగ్రెస్‌ను వీడి ఆప్‌లో చేరారు. మరోవైపు మూడు నెలల క్రితమే ఆప్‌కు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు అనితా బసోయ, నిఖిల్ చప్రానా, ధరమ్‌వీర్ బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. ఇప్పుడు మరో 13 మంది కౌన్సిలర్లు రాజీనామా చేయడం ఢిల్లీ రాజకీయాల్లో సంచలనం రేపుతోంది.

## వలసదారులకు పౌరసత్వం కోసం బిగ్‌బాస్ తరహా రియాలిటీ షో

**వాషింగ్టన్‌డిసి-నవభూమిబ్యూరో:** రెండోసారి అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న వలసదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారు. దేశ వ్యాప్తంగా వేలాది మంది వలసదారులను గుర్తించి తమ దేశాలకు పంపించేశారు. ఈ క్రమంలో వలసదారులకు ఓ అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. అమెరికా పౌరసత్వం పొందడానికి వలసదారుల కోసం 'బిగ్ బాస్' తరహాలో ఓ రియాలిటీ షోను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అంశం పరిశీలనలో ఉందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ తాజాగా వెల్లడించింది. పరిశీలనలో ఉన్న ఈ ప్రతిపాదన ఇంకా ఆమోదం కానీ, తిరస్కరణ కానీ పొందలేదని తెలిపారు. ఈ ప్రతిపాదిత రియాలిటీ షో ఎల్లిస్ ఐలాండ్‌లో నిర్వహించే అవకాశం ఉన్నట్లు అమెరికా మీడియా తెలిపింది. ఈ షోలో పాల్గొనే వలసదారులు అమెరికాపై తమ దేశభక్తిని, నిబద్ధతను చాటుకునేందుకు వివిధ పోటీల్లో పాల్గొనాల్సి ఉంటుంది. ఈ పోటీల్లో గోల్డ్ రష్, కార్ అసెంబ్లీ వంటి టాస్క్‌లు, అమెరికా చరిత్ర, సంస్కృతిపై పరీక్షలు ఉండొచ్చని సమాచారం. ఈ షోలో ఎపిసోడ్‌కు ఒకరిని చొప్పున ఎలిమినేట్ చేసే అవకాశం ఉంది. చివరి విజేతకు అమెరికా పౌరసత్వం లభించే అవకాశం ఉంటుంది.

## అమెరికా జైలు నుంచి 10 మంది ఖైదీలు పరారీ



**న్యూయార్క్-నవభూమి:** అమెరికాలోని న్యూ ఓర్లాన్స్ జైలు నుంచి 10 మంది ఖైదీలు పరారీ అయ్యారు. జైలులో విధులు నిర్వహిస్తున్న వారి హెల్ప్‌తోనే ఇలా జరిగినట్లు అధికారులు చెబుతున్నారు. పరారీ అయిన ఖైదీల్లో .. హంతకులు ఉన్నారు. ఓర్లాన్స్ పారిస్ జస్టిస్ సెంటర్‌లో .. విచారణ ఎదుర్కొంటున్న, జైలుశిక్ష పడాల్సిన ఖైదీలు ఉంటారు. అయితే ఆ ఖైదీల వయసు 19 ఏళ్ల నుంచి 42 ఏళ్ల మధ్య ఉంటుందని భావిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఒంటి గంట సమయంలో ఖైదీలు పరారీ అయినట్లు తెలుస్తోంది.ఓ సెల్‌లో ఉన్న టాయిలెట్ వెనుక భారీ రంధ్రం చేసి ఖైదీలు పరారీ అయ్యారు. గోడ ఎక్కి బయటకు దూకిన ఆ వ్యక్తులు సమీప రహదారి మీదకు వెళ్లినట్లు తెలుస్తోంది. పది మందిలో ఇద్దర్ని పట్టుకున్నారు. మరో 8 మంది ప్రస్తుతం ఇంకా చిక్కలేదని జైలు వర్గాలు చెబుతున్నాయి. ఖైదీల పరారీకి చెందిన నిఘా టీవీ దృశ్యాలు కూడా రిలీజ్ అయ్యాయి.పరారీ కోసం పోలీసు శాఖ వ్యక్తులే సహకరించినట్లు జైలు అధికారి హట్సన్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు. మానవ వేటను పోలీసులు కొనసాగిస్తున్నారు.

# అతనొక డర్టీ పోలీస్ అధికారి

● ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్‌పై ట్రంప్ ఫైర్



**వాషింగ్టన్‌డిసి-నవభూమిబ్యూరో:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను చంపేస్తామని అర్థం వచ్చే కోడ్‌తో ఎఫ్‌బీఐ మాజీ డైరెక్టర్ జేమ్స్ కామీ బెదిరింపులకు పాల్పడటంపై ట్రంప్ స్పందించారు. తన హత్యకు కుట్ర పన్నిన కామీ ఒక 'బ్యాడ్ కాప్ అని మండిపడ్డారు. తాజాగా ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.


'జేమ్స్ కామీకి ఆ కోడ్ అర్థం కచ్చితంగా తెలుసు. అతను తనను హత్య చేయాలనుకున్నాడనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. కామీ సమర్థుడు కాకపోవచ్చు. కానీ ఆ కోడ్ అర్థం తెలుసుకునే తెలివి ఉంది. కామీ దేశాధ్యక్షుడిని చంపేందుకు పిలుపునిచ్చాడు. అతడు ఒక డర్టీ కాప్ (చెడ్డ పోలీస్ అధికారి)' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా జేమ్స్ కామీ '86 47' అనే కోడ్‌ను ఇన్‌స్టాలో పెట్టి, డిలీట్ చేశారు. అమెరికా 47వ అధ్యక్షుడిని చంపడం అనే అర్థం వచ్చేలా ఆ రహస్య కోడ్ ఉందని అధికారులు తెలిపారు. దాంతో అతడి చర్యలపై అమెరికా సీక్రెట్ సర్వీస్ సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయి.

కాగా తన పోస్టుపై కామీ స్పందిస్తూ.. తాను బీచ్‌వాక్ చేస్తున్న సమయంలో చూసిన షెల్‌ల చిత్రాన్ని పోస్ట్ చేశానని తెలిపారు. ఆ పోస్ట్‌ను అధికారులు తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. ఆ నెంబర్లను హత్యలు చేయడానికి ఉపయోగిస్తారనే విషయం తనకు తెలియదని చెప్పారు. అమెరికా అధ్యక్షుడిని చంపాలనే ఉద్దేశం తనకు లేదని స్పష్టంచేశారు. పోస్టు పెట్టాక తనపై అసంబద్ధమైన ఆరోపణలు రావడంతో దాన్ని డిలీట్ చేసినట్లు వెల్లడించారు. కామీ పోస్టుపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎఫ్‌బీఐ డైరెక్టర్ కాష్ పటేల్ తెలిపారు. ఇప్పటికే సీక్రెట్ సర్వీస్ అధికారులు కామీని ప్రశ్నించినట్లు అక్కడి మీడియా తెలుపుతోంది.

ఇదిలావుంటే గతంలోనూ ట్రంప్‌పై పలుమార్లు హత్యాయత్నాలు జరిగాయి. గత ఏడాది అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా పెన్సిల్వేనియాలో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఒక దుండగుడు ట్రంప్‌పై కాల్పులు జరిగాయి. అప్పుడు ట్రంప్ కుడి చెవిపై గాయమైంది. అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వేగంగా స్పందించి ఆయనను కాపాడగలిగారు. తర్వాత ఫ్లోరిడాలోని వెస్ట్‌పామ్ బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ఒక వ్యక్తి ఫెన్సింగ్ వద్దకు తుపాకీతో రావడాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి.

అనంతరం కాల్పులు జరిపి అతడిని అరెస్టు చేశాయి. ఆ తర్వాత మరోసారి ట్రంప్ పాల్గొన్న ఒక సమావేశానికి దగ్గరగా ఉన్న ఒక కన్వెన్షన్ సమీపంలో మాస్క్ ధరించిన ఒక సాయుధ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఆ వ్యక్తి బ్యాగులో ఏకే-47 తుపాకీ ఉన్నట్లు ఫాక్స్ న్యూస్ పేర్కొంది. బ్యాగులో తూటాల మ్యాగజైన్‌ను కూడా గుర్తించినట్లు సమాచారం. దాంతో ట్రంప్ భద్రతను భారీగా పెంచినట్లు అధికారులు తెలిపారు.

## ఏకంగా వెయ్యి కిలోమీటర్లు ఈది.. ఒడిశా నుంచి ఏపీకి తాబేలు



**నెల్లూరు-నవభూమి:** ఆలివ్ రిడ్లే తాబేళ్ల జీవన విధానం, పునరుత్పత్తిపై చేస్తున్న పరిశోధనల్లో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఒక ఆలివ్ రిడ్లే తాబేలు ఒడిశాలోని కేంద్రపడ జిల్లా గహీర్‌మత్ వద్ద సముద్రంలో ప్రయాణం ప్రారంభించి 51 రోజుల తర్వాత ఆంధ్రప్రదేశ్ తీరానికి చేరుకుంది. ఈ 51 రోజుల్లో ఆ తాబేలు వెయ్యి కిలోమీటర్లు ఈదినట్లు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రేమ్ శంకర్ ఝా తెలిపారు.ఆలివ్ రిడ్లే తాబేలుకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్యాగ్‌ను అమర్చి పరిశీలించగా ఈ విషయాలు తెలిశాయని ప్రేమ్ శంకర్ చెప్పారు. గతంలో మరో తాబేలు శ్రీలంక, తమిళనాడు, పుదుచ్చేరిల మీదుగా ఆంధ్రాకు చేరిందని తెలిపారు. నాలుగేళ్ల కిందట కూడా ఒడిశా తీరంలో ట్యాగ్ వేసిన ఓ తాబేలు 3,500 కిలోమీటర్లు ప్రయాణించి గుడ్లు పెట్టేందుకు ఇటీవల మహారాష్ట్రలోని రత్నగిరి తీరానికి చేరుకుందని వెల్లడించారు.

# మానవాళికి పాక్ ప్రమాదకరంగా మారింది : ఓవైసీ



**హైదరాబాద్-నవభూమి:** పాకిస్థాన్ ఎన్నో ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నదని, ఆ దేశం మానవాళికి ప్రమాదకరంగా మారినట్లు ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీఅన్నారు. ఇటీవల జరిగిన పెహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ చర్యల గురించి ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆల్ పార్టీ బృందాన్ని పంపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశాన్ని పేర్కొన్నారు.

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఎలా అమాయకుల్ని చంపుతున్నారన్న విషయాన్ని ప్రపంచానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. పాక్ ఉగ్రవాదానికి భారత్ బాధిత దేశంగా నిలిచిందని, ఇప్పటి వరకు తమాషా చూశామని, జియా ఉల్ హక్ కాలం నుంచి ప్రజల్ని చంపేశారన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే దౌత్యపరమైన అంశాలను తనకు ఇంకా వెల్లడించలేదన్నారు.

ఇస్లామిక్ దేశమని చెప్పుకుంటున్న పాకిస్థాన్ తన చర్యల్ని మానుకోవాలన్నారు. భారత్‌లో సుమారు 20 కోట్ల మంది ముస్లింలు జీవిస్తున్నారని, ఈ విషయాన్ని కూడా ప్రపంచ దేశాలకు తెలియజేయాలన్నారు.

ఇండియాను దెబ్బతీసి, మతఘర్షణలు రాజేసి, దేశ ఆర్థిక వృద్ధిని అడ్డుకోవాలని పాకిస్థాన్ భావిస్తున్నట్లు ఓవైసీ తెలిపారు.

వాళ్లు తమాషా చేస్తున్నారని, వాళ్లు ఇలాంటి పనులు ఆపబోరని, కానీ పెహల్గామ్ దాడితో భారత్ తన సహనం కోల్పోయిందని ఓవైసీ అన్నారు. ఉగ్రవాదులకు ఆయుధాలు ఇవ్వడం, శిక్షణ ఇవ్వడం, ఫైనాన్సింగ్ ద్వారా పాకిస్థాన్ మానవాళికి ప్రమాదంగా మారినట్లు ఓవైసీ తెలిపారు.

## మీకు అనవసరం.. దూరంగా ఉండండి: బ్రిటన్ ప్రధానిపై రష్యా ఫైర్

**మాస్కో-నవభూమి:** ఉక్రెయిన్‌లో 30 రోజుల పాటు కాల్పుల విరమణ పాటించాలని, శాంతి చర్చలకు నిరాకరిస్తే అధ్యక్షుడు పుతిన్ తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ చేసిన హెచ్చరికలపై రష్యా తీవ్రంగా స్పందించింది. స్టార్మర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రష్యా, యుద్ధాన్ని మరింత ఉధృతం చేసేలా యూకే వ్యవహరిస్తోందని ఆరోపించింది. పుతిన్ ను మీరు బెదిరించలేరు... ఇది మీకు సంబంధం లేని విషయం... దూరంగా ఉండండి అని స్పష్టం చేసింది. ఈ మేరకు లండన్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in


## బాలయ్య కిట్‌లో మరో హిట్...



'హిట్ ఫ్రాంచైజీ'లో బాలయ్య నటించనున్నాడని విశేషంగా వినిపిస్తోంది. హిట్ ఫ్రాంచైజీలో తరువాత వచ్చే సినిమాలో హీరో ఎవరన్నది రివీల్ చేయడం ఓ విశేషం! అడివి శేష 'హిట్ 2'లో క్లయిమాక్స్ లో నాని కనిపించాడు. 'హిట్ 3'లో నానియే హీరోగా నటించాడు. ఇక 'హిట్ 3' ఎండింగ్ లో కార్తి కనిపించాడు. అంటే రాబోయే 'హిట్ 4'లో కార్తి హీరో అని తేలిపోయింది. అంతా బాగానే ఉంది. ఇప్పుడు 'హిట్ 4' చివరలో ఏ హీరో కనిపించి 'హిట్ 5'లో కథానాయకుడవుతాడో అన్న ఆసక్తి నెలకొంది. ఇక్కడే బాలయ్యతో నానికి ఉన్న అనుబంధం పనిచేసిందని అంటున్నారు సినీజనం. 'హిట్ 4' చివరలో బాలయ్య కనిపిస్తారని, తరువాత రాబోయే 'హిట్ 5'లో ఆయనే హీరోగా నటించనున్నారని టాలీవుడ్ లో టముకు సాగుతోంది. 'హిట్ 5'లో నటించడానికి బాలయ్య కూడా అంగీకరించారని టాలీవుడ్ టాక్. అంతేకాదు 'హిట్ 5'లో బాలయ్య మెయిన్ హీరో కాగా, నాని, కార్తి కూడా కనిపిస్తారని వినికిడి. ఇదిలా ఉంటే 'హిట్ 5' తరువాత కూడా మరో రెండు సినిమాలు ఈ ఫ్రాంచైజీలో ఉంటాయని వాటిలోనూ టాప్ హీరోస్ మెయిన్ లీడ్స్ లో కనిపిస్తారని సమాచారం. డైరెక్టర్ శైలేష్ కొలను క్యాంప్ నుండే వినిపిస్తున్న మాట ఏంటంటే 'హిట్ 7' దాకా ఫ్రాంచైజీ సాగుతుందట! మరి 'హిట్ 5'లో బాలయ్య మెయిన్ లీడ్ లో కనిపిస్తే, రాబోయే 'హిట్ 6', 'హిట్ 7'లో నటించే టాప్ స్టార్స్ ఎవరబ్బా అన్న ఆసక్తి కూడా సాగుతోంది. ఇదే జరిగితే ఇండియన్ స్క్రీన్ పై ఏడు భాగాలుగా వచ్చిన ఫ్రాంచైజీగా 'హిట్' ఓ రికార్డ్ సృష్టించనుంది. ఇంతకూ 'హిట్ 5'లో బాలయ్య నటిస్తున్నాడంటారా? అన్న అనుమానాలూ కొందరిలో కలుగుతున్నాయి. ఏమవుతుందో చూద్దాం.

నవచిత్ర



# 3 దుర్ఘటనల దృశ్యరూపమే '23'



'23 ఇరవై మూడు' సినిమా విడుదలకు ముందే సోషల్ మీడియాలో ఒక పాజిటివ్ బజ్ క్రియేట్ చేసుకుంది. ఇరవై మూడు' సినిమా విడుదలకు ముందే సోషల్ మీడియాలో ఒక పాజిటివ్ బజ్ క్రియేట్ చేసుకుంది. దర్శకుడు రాజ్, 'మల్లేశం', '8 మెట్రో' లాంటి నిజమైన కథలతో అందరి దృష్టిని ఆకర్షించిన సంగతి తెలిసిందే. ఈసారి 90వ దశకంలో జరిగిన చుండూరు మారణకాండ (1991), చిలకలూరిపేట బస్సు దహనం (1993), జూబ్లీ హిల్స్ బాంబ్ బ్లాస్ట్ (1997) లాంటి మూడు నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని ఈ సినిమాను తెరకెక్కించాడు. సామాజిక అసమానతలు, న్యాయవ్యవస్థలో వివక్షలపై సమాజానికి కళ్లు తెరిపించేలా ఈ సినిమా రూపొందిందని పబ్లిక్ టాక్ నడుస్తోంది. సినిమా కథ ఒక ఉన్నత కుల న్యాయవాది చంద్ర (ప్రణీత్) కోణం నుంచి మొదలై, యువ జంట సాగర్ (తేజ), సుశీల (తన్మై) జీవితంలోకి వెళ్తుంది. సాగర్ స్నేహితుడు దాసు పాత్ర కూడా కీలకంగా ఉంది. ఒక చిన్న తప్పు ఎలా బస్సు దహనానికి దారితీసింది, దాని తర్వాత జరిగిన పరిణామాలు, ఈ ఘటనలన్నీ న్యాయవ్యవస్థతో ఎలా ముడిపడ్డాయని సినిమా చూపిస్తుంది. తండ్రి వల్లే ఇంట్లో నుంచి పారిపోయా "అందరూ సమానమే, కానీ కొందరు మరింత సమానం" అనే ట్యాగ్‌లైన్‌తో సమాజంలో న్యాయం అందరికీ సమానంగా జరుగుతుందా అనే ప్రశ్నను హైలెట్ చేసింది. సినిమా ట్రైలర్‌లోనే హైలెట్ అయిన కొన్ని డైలాగ్‌లు, నిజాయితీతో కూడిన చిత్రణ ప్రేక్షకులను ఆకర్షించాయి. చుండూరు ఘటనలో ఎనిమిది మంది దళితులు చనిపోగా, నిందితులు నిర్దోషులుగా విడుదల కావడం, చిలకలూరిపేట ఘటనలో దళిత నిందితులకు మరణశిక్ష (తర్వాత జీవిత ఖైదుగా మార్చబడింది) లాంటి నిజ ఘటనలను సినిమా తీసుకుంది. ఈ ఏడాది ఆ హీరోల ఫ్యాన్స్‌కే నిరాశే ఈ అంశాలను డాక్యు-డ్రామా స్టైల్‌లో చూపించడం సినిమాకు ప్లస్ అయిందని, జైలు వాతావరణం, నేరస్తుడి పశ్చాత్తాపం లాంటి అంశాలను ఆలోచింపజేసేలా చూపించారని ప్రేక్షకులు చెబుతున్నారు. ప ర్ఫా ర్మె న్స్ విషయానికొస్తే, తేజ సాగర్‌గా మొదట్లో అమాయకత్వాన్ని బాగా చూపించాడు,

## గీతా ఆర్ట్స్‌లో రెండు సినిమాలు



తెలుగు సినిమా హీరోల్లో శ్రీవిష్ణు ది ఓ ప్రత్యేక శైలి. వినోదంతో పాటు చిన్నపాటి సందేశాన్ని కూడా తన చిత్రాల ద్వారా ఇవ్వాలని చూస్తుంటాడు. అయితే ఒక్కోసారి అవి టార్గెట్ ఆడియెన్స్ ను మెప్పించడంలో విఫలం కూడా అవుతుంటాయి. అయినా తన పంథాను మార్చుకోడు. 'సమ జవర గమన' తర్వాత సరైన విజయం లేని శ్రీవిష్ణును 'హ్యాష్ ట్యాగ్ సింగిల్' మూవీ సక్సెస్ గొప్ప ఓదార్పును ఇచ్చింది. ఈ సినిమాకు తొలుత డివైడ్ టాక్ వచ్చినా... సమ్మర్ సీజన్ లో విడుదలైన ఇతర చిత్రాలేవీ ఈ స్థాయిలో కూడా ప్రేక్షకులను ఆకట్టుకోకపోవడం 'సింగిల్' మూవీకి కలిసొచ్చింది. ఓ రకంగా ఇందులో హీరోయిన్లుగా నటించిన కేతిక శర్మ , ఇవానా కు కూడా 'సింగిల్' మెమొరబుల్ మూవీ అనుకోవచ్చు. కేతిక శర్మ కెరీర్‌లోనే ఈ స్థాయిని అందుకున్న సినిమా మరొకటి లేదు. అలానే తమిళ నటి, 'లవ్ టుడే' ఫేమ్ ఇవానాకు ఇదే తొలి తెలుగు సినిమా. ఈ చిత్రం విజయాన్ని ఆమె కూడా బాగా ఆస్వాదిస్తోంది. ఇక 'వెన్నెల' కిశోంఇటీవల చాలా చిత్రాలలో కీలక పాత్రలు పోషించాడు. 'శ్రీకాకుళం షెర్లాక్ హెూమ్స్' సినిమాలో హీరోగానూ చేశాడు. అయితే ఆ చిత్రాలేవీ పెద్దంతగా విజయాలను అందుకోలేదు. 'వెన్నెల' కిశోర్ కష్టానికి తగ్గ పేరు కూడా రాలేదు. కానీ 'చసింగిల్' మూవీ విడుదలైన దగ్గర నుండి హీరో శ్రీవిష్ణుతో సరిసమానంగా 'వెన్నెల' కిశోర్ కామెడీని పండించాడని, అతనే ఇందులో సెకండ్ హీరో అని ప్రచారం జరిగింది. సో.. ఆ రకంగా 'వెన్నెల' కిశోర్ సైతం ఈ సినిమా విజయంతో హ్యాపీ!

ఇదిలా ఉంటే... 'సింగిల్' మూవీ సమర్పకులు అల్లు అరవింద్ ఈ సినిమా విజయోత్సవంలో ఓ కీలక ప్రకటన చేశారు. 'చసింగిల్' మూవీ తొలి కాపీ చూసిన వెంటనే శ్రీవిష్ణుతో ఒకటి కాదు రెండు సినిమాలు తీయాలనే నిర్ణయానికి వచ్చానని, అడ్వాన్స్ గా బ్లాంక్ చెక్ సైతం ఇచ్చానని అన్నారు. ఇవాళ సినిమా విడుదలైన తర్వాత హీరోలు, నిర్మాతలు ఎడముఖం పెడముఖంగా ఉండిపోతున్నారు. ప్రాఫిట్ వచ్చినా... లాస్ వచ్చినా... కూడా వారి మధ్య సంబంధాలు సజావుగా సాగడం లేదు. అలాంటి టైమ్ లో సినిమా జనంలోకి కూడా వెళ్ళకముందే అల్లు అరవింద్... శ్రీవిష్ణుతో మరో రెండు సినిమాలకు కమిట్ కావడం విశేషమే అని అంటున్నారు. సినిమాలో యాక్ట్ చేయడమే కాకుండా... ప్రమోషన్స్ విషయంలోనూ శ్రీవిష్ణు ప్రత్యేక శ్రద్ధ చూపడం అల్లు అరవింద్‌కు బాగా నచ్చేసినట్టుంది.




మూడేళ్ల ముందు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగిన పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేయడం లేదు. మూడేళ్ల ముందు టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేయడం లేదు. ముకుంద సినిమాతో టాలీవుడ్ కు ఎంట్రీ ఇచ్చిన పూజా తక్కువ కాలంలోనే సౌత్ లోని అగ్ర హీరోలందరితో జత కట్టి స్టార్ హీరోయిన్ గా నిలిచింది. కానీ వరుస ఫ్లాపులు పూజాకు తెలుగులో ఆఫర్లను తగ్గించేశాయి. రాధేశ్యామ్ తర్వాత పూజా కెరీర్ బాగా డల్ అయిపోయింది. ఆ తర్వాత నుంచి పూజా ఏ సినిమా చేసినా ఫ్లాపే అవుతుంది. దీంతో దర్శకనిర్మాతలు ఆమె వెంట పడటం మానేశారు. అయితే రీసెంట్‌గా సూర్య హీరోగా కోలీవుడ్ లో పూజా హెగ్డే రెట్రో అనే సినిమా చేసిన సంగతి తెలిసిందే. రెట్రో ప్రమోషన్స్ లో భాగంగా పూజా తాను త్వరలోనే తెలుగులో ఓ లవ్ స్టోరీ చేయబోతున్నట్టు వెల్లడించింది. రెట్రో సినిమాపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఆ సినిమాను అందరికంటే ఎక్కువగా ఓన్ చేసుకుని మరీ పూజా ప్రమోషన్స్ చేస్తే ఆ సినిమా కూడా అమ్మడి ఆశలపై నీళ్లు చల్లింది.

## పూజాకు కలిసిరాని కాలం

కోలీవుడ్ లోనే సక్సెస్ అవని ఈ సినిమాను తెలుగులో ఎవరూ పెద్దగా పట్టించుకున్నది లేదు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో కలిసి జన నాయగన్ సినిమా చేస్తున్న పూజా ఆ సినిమాతో ఎలాగైనా సక్సెస్ అందుకోవాలని చూస్తోంది. జన నాయగన్ హిట్ అయితే పూజాకు మళ్లీ అవకాశాలు వచ్చే ఛాన్సుంది. ఆ సినిమా కూడా అమ్మడికి నిరాశే మిగిలిస్తే ఇక పూజా తన కెరీర్ పై ఆశలు వదులుకోవాల్సిందేననే పరిస్థితికి వస్తుంది. అయితే పూజా చేతిలో ఆఫర్లున్నా లేకపోయినా అమ్మడు ఫిట్‌నెస్, వర్కవుట్స్ విషయంలో మాత్రం చాలా కేర్ తీసుకుంటూ ఉంటుంది. అందులో భాగంగానే రీసెంట్ గా ఇన్‌స్టాలో అమ్మడు ఓ స్టోరీ పెట్టింది. బ్రెడ్, నూడుల్స్ లాంటివి తింటే ఎక్స్‌ట్రా వర్కవుట్స్ చేయాల్సిందేనం టూ పూజా ఓ సెల్ఫీని పోస్ట్ చేసింది. ఆ సెల్ఫీలో పూజా అప్పుడే వర్కవుట్స్ చేసి అలసిపోయి పడుకున్నట్టు కనిపిస్తోంది.

# వీరమల్లు ఆగమనానికి రంగం సిద్ధం



ఈ ఏడాది విడుదల కానున్న భారీ పాన్ ఇండియా సినిమాల్లో 'హరిహర వీరమల్లు' ఒకటి. అగ్ర హీరో పవన్‌కల్యాణ్ నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. జూన్ 12న సినిమా విడుదలకానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, రెండు పాటలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయని మేకర్స్ చెబుతున్నారు. త్వరలోనే ఈ సినిమాలోని మూడో గీతం కూడా విడుదల కానున్నదని, అలాగే.. ట్రైలర్‌ని కూడా విడుదల చేస్తామని, సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చేలా ట్రైలర్ ఉండబోతున్నదని వారు తెలిపారు.

వెండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతాన్ని ప్రేక్షకులకు అందించాలనే దృక్పథంతో దర్శకుడు ఎ.ఎం.జ్యోతికృష్ణ అవిశ్రాంతంగా ఈ సినిమాకోసం శ్రమిస్తున్నారని చిత్ర నిర్మాత ఎ.దయాకర్‌రావు తెలిపారు. పవన్‌కల్యాణ్ కెరీర్‌లో తొలిసారి జానపద వీరుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబుగా బాబీ డియోల్ కనిపించనున్నారు. నిధి అగర్వాల్ ఇందులో కథానాయిక. అనుపమ్‌ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, ర ఘు బా బు, సుబ్బరాజు, నోరా ఫతేహి ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్, సంగీతం: ఎం.ఎం.కీరవాణి, సమర్పణ: ఎ.ఎం.రత్నం, నిర్మాణం: మెగా సూర్య ప్రొడక్షన్స్.

ఆరేళ్ల తర్వాత రిలీజ్..ఈ చిత్రం 2019 లో మొదలైంది. రిలీజ్ 2025 లో జరుగుతుంది. వకీల్ సాబ్, -భీమ్లా నాయక్ కంటే ముందే వీరమల్లు మొదలైన పెద్ద ప్రాజెక్ట్ కావడంతో రిలీజ్ సాధ్యపడలేదు. షూటింగ్ మొల్లగా చేసు కుంటూ రావడం ఓ కారణమైతే 2019 లో జగన్ అధికారంలోకి రావడంతో? ప్రభుత్వం తీరును ఎండగట్టే పనిలోబిజీ అయ్యారు. కాలక్రమంలో రాజకీయంగా మరింత బిజీగా అయ్యారు. అటుపై చంద్రబాబు నాయుడు తో కలిసి కూటమి ఏర్పాటు చేయడం ..ప్రభుత్వం అధికారంలోకి రావడం ఇలా....ఉప ముఖ్యమంత్రి కావడంతో పవన్ మరింత బిజీ అయ్యారు. దీంతో వీరమల్లు సహా ఓజీ సినిమాలను పూర్తిగా పక్కన బెట్టినట్లు అయింది. షూటింగ్ కు హాజరయ్యే సమయం పవన్ చేతుల్లో లేకుండా పోయింది. అలా చూస్తూ చూస్తూనే వీరమల్లుకు ఆరేళ్లు గడిచిపోయాయి. దీంతో ఈసినిమాపై పెద్దగా బజ్ కూడా లేదు. రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో హైప్ అయినా క్రియేట్ అయిందా? అంటే అదీ లేదు. పాటల పరంగానూ వీక్ గానే కనిపిస్తుంది. జూన్ 12న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో సినిమాకు ప్రచారం తప్పనిసరి. అయితే హరిహర వీరమల్లు ట్రైలర్ దుబాయిలోని ఖలీఫా బుర్జ్‌పై ప్రదర్శించబోతోందని కబురొచ్చింది.

## మళ్లీ నయన్‌తారే..



మెగాస్టార్ చి రం జీ వి , ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో ఓ మూవీ (మెగా 157) తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పూజాకార్యక్రమాలు కూడా జరుపుకుంది. త్వరలోనే షూటింగ్ కూడా స్టార్ట్ చేయబోతోన్నారు మేకర్స్. ఈ లోపు చిరు కోసం అనిల్ కథానాయికను ఫిక్స్ చేశారు. ఈ చిత్రంలో మెగాస్టార్‌కు జోడిగా నయనతార నటిస్తోందని పుకార్లు వచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు వాటినే నిజం చేస్తూ మేకర్స్ ఆమెనే హీరోయిన్‌గా ఫిక్స్ చేశారు. ఈ మేరకు తాజాగా ఓ వీడియోను కూడా విడుదల చేశారు.

'మెగా 157' ప్రాజెక్ట్‌లోకి నయన్ వచ్చిందంటూ వదిలిన వీడియో ఆకట్టుకుంటోంది. మరోసారి అనిల్ రావిపూడి తనదైనశైలిలో ఈ వీడియోను రూపొందించారు. ఒక విధంగా చెప్పాలంటే... అసలు ప్రమోషన్స్ అంటే నో చెప్పే నయన్‌తోనే సినిమా ఆరంభానికి ముందే ఆమెను అనిల్ ప్రమోషన్స్‌లోకి తీసుకొచ్చారనే చెప్పాలి. వీడియో చివర్లో సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం అని ఇద్దరూ (నయన్, అనిల్) చిరు ఐకానిక్ పోజులు పెట్టడం ఆకట్టుకుంటోంది. అలాగే చిరంజీవి మేనరిజంలో హలో మాస్టారు... కెమెరా కొద్దిగా రైట్ టర్నింగ్ ఇచ్చుకోమ్మా అంటూ చెప్పిన సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ ప్రాజెక్టులోకి ఆమెను ఆహ్వానిస్తూ చిరంజీవి కూడా పోస్టు పెట్టారు. "హ్యాట్రిక్ మూవీకి స్వాగతం. ఆమెతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉంది" అని చిరు అన్నారు. కాగా, చిరు, నయన్ కాంబినేషన్‌లో ఇదివరకే 'సైరా నరసింహారెడ్డి', 'గాడ్ ఫాదర్' చిత్రాలు వచ్చిన విషయం తెలిసిందే. ఇక, ఈ మూవీ షూటింగ్‌ను ఈ ఏడాదిలోనే పూర్తి చేసి, 2026 సంక్రాంతికి సినిమాను విడుదల చేయనున్నారు. ఈ మేరకు ఇప్పటికే మేకర్స్ ప్రకటించారు. భీమ్స్ సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ. మరోవైపు ఇప్పటికే విశ్వంభరను పూర్తి చేసిన చిరంజీవి... అనిల్ మూవీ తర్వాత దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెలాతో మరో సినిమా చేయనున్నారు.

## చరిత్రకు అడుగు దూరంలో కోహ్లీ..




**బెంగుళూరు-నవభూమి:** ఐపీఎల్ 18వ సీజన్‌లో చెలరేగిపోతున్న విరాట్ కోహ్లీ చరిత్రకు అడుగుదూరంలో నిలిచాడు. ఈ ఎడిషన్‌లో ఇప్పటికే 7 హాఫ్ సెంచరీతో గర్జించిన విరాట్.. మరో ఒక ఫిఫ్టీ సాధించాడంటే ఈ లీగ్‌లో 'ఆల్‌టైమ్ రికార్డు' బద్ధలు కొడుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 62 అర్ధ శతకాలు ఉన్నాయి. భీకర ఫామ్‌లో ఉన్న ఈ రన్ మెషీన్ మరొకసారి బ్యాటు ఝులిపించి యాభైకి చేరువైతే డేవిడ్ వార్నర్ ను అధిగమిస్తాడు.

ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లలో కోహ్లీ ముందు వరుసలో ఉంటాడు. 2016లో నాలుగు సెంచరీలో రికార్డులు నెలకొల్పిన విరాట్.. ప్రస్తుతం అర్ధ శతకాలతోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. ప్రస్తుతం అతడు 62 ఫిఫ్టీలతో డేవిడ్ వార్నర్‌తో సమానంగా ఉన్నాడు. ఆసీస్ ఓపెనర్ ఐపీఎల్‌కు దూరం కావడంతో అతడి రికార్డును బ్రేక్ చేసే సువర్ణావకాశం కోహ్లీకి రానుంది. శనివారం చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతాపై కింగ్ కోహ్లీ ఈ రికార్డు బ్రేక్ చేయాలని యావత్ ఆర్సీబీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

వార్నర్ 184 ఇన్నింగ్స్‌ల్లో 62 ఫిఫ్టీలు బాదగా.. కోహ్లీ 255 ఇన్నింగ్స్‌లు తీసుకున్నాడు. ఇక పంజాబ్ కింగ్స్ మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ 51 హాఫ్ సెంచరీతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. అభిమానులు ముద్దుగా గబ్బర్‌గా పిలుచుకునే ధావన్ 221 ఇన్నింగ్స్‌ల్లో ఇన్ని యాభైలు సాధించాడు.

**బ్రేక్ తర్వాత తొలి పోరు..** వారం రోజులకుపైగా వాయిదా పడిన ఐపీఎల్ 18వ సీజన్ లీగ్ మ్యాచ్‌లు నేటితో పునః ప్రారంభం కానున్నాయి. హిటర్ల బ్యాటింగ్ మెరుపులు.. బౌలర్ల వికెట్ సంబురాలను చూడలేకపోయిన అభిమానులు ఇక పండుగ చేసుకోనున్నారు. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారిన వేళ శనివారం బెంగళూరులో ఐపీఎల్ షో టైమ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును కోల్‌కతా నైట్ రైడర్స్‌ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌తో మళ్లీ ఐపీఎల్ సందడి మొదలవుతుం డడంతో భారీగా ఫ్యాన్స్ మైదానానికి తరలి రానున్నారు.

## సచిన్‌కు ప్రత్యేక గౌరవం..




**ముంబై-నవభూమి** భారత క్రికెట్ దిగ్గజాలను భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రత్యేకంగా గౌరవిస్తోంది. విశేష సేవలిందించిన ఆటగాళ్లను ప్రత్యేక బోర్డు రూమ్‌లు ఏర్పాటు చేస్తోంది. మొన్ననే సునీల్ గవాస్కర్ పేరిట ప్రత్యేక బోర్డ్‌రూమ్ ఏర్పాటు చేసిన బీసీసీఐ.. శనివారం సచిన్ టెండూల్కర్ పేరిట స్పెషల్ గదిని ప్రారంభించింది. ముంబైలోని బోర్డు ప్రధాన కార్యాలయంలో మాస్టర్ బ్లాస్టర్ నూరు శతకాలకు గుర్తుగా100' పేరుతో బోర్డు రూమ్‌ను ఏర్పాటు చేశారు బీసీసీఐ అధికారులు. తద్వారా సన్నీ తర్వాత బోర్డ్ రూమ్ కలిగిన రెండో భారత క్రికెటర్‌గా సచిన్ పేరు మార్మోగిపోతోంది. ఈ సందర్భంగా క్రికెట్ లెజెండ్ ఒకింత భావోద్వేగానికి లోనయ్యాడు. 'నాకు ఈ గౌరవం కల్పించినందుకు బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, ఉపాధ్యకుడు రాజీవ్ శుక్లా, సెక్రటరీ సైకియాలకు ధన్యవాదాలు. నా జీవితంలో మొదటిసారి ఇలాంటి ప్రత్యేక గౌరవాన్ని చవిచూస్తున్నాను. ఎందుకంటే.. ముంబైలోనే నా క్రికెట్ కెరియర్ మొదలైంది. భారత జట్టుకు విశేష సేవలు అందించిన నాపేరిట ఒక ప్రత్యేక గది ఏర్పాటు చేయడం నా మనసుకెంతో సంతోషాన్నిఇస్తోంది. ఒక ఆటగాడిగా నేను సాధించిన పలు ట్రోఫీల కంటే ఈ రూమ్ నాకు చాలా విలువైనది' అని సచిన్ తెలిపాడు. తన సొగసైన ఆటతో అంతర్జాతీయ క్రికెట్‌ను శాసించిన సచిన్.. రికార్డుల వీరుడిగా చరిత్రపుటల్లో చోటు సంపాదించాడు.

నవక్రీడ

## బెంగళూరులో భారీ వర్షం..

**బెంగుళూరు-నవభూమి:** ఐపీఎల్ రీ ఎంట్రీ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారింది. బెంగళూరులో భారీ వర్షం కురుస్తోంది. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా వాయిదా పడిన ఐపీఎల్ ఈ రోజు (మే 17) తిరిగి ప్రారంభం కాబోతోంది 2025). బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడుతున్నా యి. ఈ మ్యాచ్‌లో గెలిచి నేరుగా ప్లే ఆఫ్స్‌కు చేరుకోవాలని ఆర్సీబీ ఉవిళ్లూరుతోంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో విజయం సాధించి ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలని కేకేఆర్ కృతనిశ్చయంతో ఉంది ఇరు జట్ల ఆశలకు వర్షం అడ్డంకిగా మారింది. వాతావరణ శాఖ హెచ్చరించినట్టుగానే బెంగళూరులో భారీ వర్షం కురుస్తోంది. దీంతో చిన్నస్వామి స్టేడియంలోని పిచ్‌ను కవర్లతో కప్పి ఉంచారు. వర్షం తగ్గిన తర్వాతే టాస్ వేస్తారు. వర్షం తగ్గకపోతే మ్యాచ్ రద్దయ్యే ప్రమాదం ఉంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దైతే అప్పుడు ఇరు జట్లకు చెరో పాయింట్ లభిస్తుంది. దీంతో కేకేఆర్ ఈ



టోర్నీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి తప్పుకుంటుంది. ఆర్సీబీ మళ్లీ టేబుల్ టాప్ స్పాట్‌కు చేరుకుంటుంది. అయితే ప్లే ఆఫ్స్ బెర్త్‌ను కన్ఫామ్ చేసుకోవాలంటే మాత్రం ఆర్సీబీ మరో విజయం సాధించాల్సిందే

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**